



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 279 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం ఆదివారం 15 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 279 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SUN 15 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Prakasam, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

- ప్రధాని నరేంద్ర మోదీ జూన్ 15 నుంచి 19 వరకు విదేశీ పర్యటన
- తొలుత సైప్రస్, తర్వాత కెనడా, చివరగా క్రొయేషియాలను సందర్శన
- కెనడాలోని కాననాస్కిస్‌లో జీ-7 సదస్సులో పాల్గొననున్న ప్రధాని
- ఇంధన భద్రత, ఏఐ, క్వాంటం అంశాలపై కీలక చర్చల్లో భాగస్వామ్యం
- రెండు దశాబ్దాల తర్వాత సైప్రస్‌కు, తొలిసారిగా క్రొయేషియాకు భారత ప్రధాని
- యూరోపియన్ యూనియన్‌తో బంధాల బలోపేతంపై ప్రత్యేక దృష్టి



వివరాలు 2లో..

## అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- తల్లికి వందనంపై చంద్రబాబు మాట తప్పారంటూ రోజా ఫైర్
- కేంద్రీయ విద్యాలయాల్లో చదివేవారిని అనర్హులను చేశారని ఆరోపణ
- మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ అంటూ ట్వీట్

పెన్ పవర్ డెస్క్:తల్లికి వందనం పథకం విషయంలో చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పుతోందని, తల్లులను మోసం చేస్తోందని వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల

వివరాలు 2లో..



## నా తండ్రి ఇలాగే మరణించారు.. వారి బాధను అర్థం చేసుకోగలను

- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై రామ్మోహన్ నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష
- దర్యాప్తునకు ఐదుగురు సభ్యుల కమిటీ ఏర్పాటు చేసినట్లు వెల్లడి
- హెూంశాఖ సెక్రటరీ నేతృత్వంలో మరో ప్రత్యేక బృందం
- లభ్యమైన బ్లాక్ బాక్స్, విశ్లేషణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న మంత్రి



పెన్ పవర్ డెస్క్:"నా తండ్రి కూడా ప్రమాదంలోనే మరణించారు. అహ్మదాబాద్ ఎయిరిండియా విమాన ప్రమాద ప్రభావ కుటుంబాల బాధ నాకు తెలుసు.. నేను అర్థం చేసుకోగలను" అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాద ఘటనను

వివరాలు 2లో..

## కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- కూర్మలో ఆధ్యాత్మిక కేంద్రానికి నిప్పు, భారీ ఆస్తి నష్టం
- దుండగుల పనేనని నిర్వాహకుల ఆరోపణ, దర్యాప్తు ముమ్మరం
- ఘటనపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి
- లోతైన విచారణ జరపాలని పోలీసులకు ఆదేశం
- కూర్మ గ్రామ పునరుద్ధరణకు పూర్తి సహాయంపై భరోసా



పెన్ పవర్ డెస్క్: శ్రీకాకుళం జిల్లా హిరమండలం మండల పరిధిలోని కూర్మ గ్రామంలో ప్రశాంతతకు భంగం వాటిల్లింది. ఆధ్యాత్మిక చింతనతో, ప్రకృతి ఒడిలో జీవనం సాగించే ఈ గ్రామంలోని ఇస్కాన్ రాధాకృష్ణ మందిరం కొన్నిరోజుల కిందట జరిగిన అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోయింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిందా లేక

వివరాలు 2లో..

# రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

## చంద్రబాబుపై వైయస్ జగన్ ఫైర్

- రైతులను పరామర్శించడానికి వెళ్తే టీడీపీ వాళ్లను ఉసిగొల్పుతారా..?
- మా ప్రోగ్రాం డైవర్ట్ చేసేందుకు ఇలా చేయించడం దుర్మార్గం
- సోషల్ మీడియా వేదికగా మాజీ సీఎం జగన్ ఫైర్

పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనలో నిరసనల పేరిట ఉద్రిక్తతలకు కారణమైనవాళ్లను వదిలేసి.. అమాయక ప్రజలపై, రైతులపైనా కేసులు పెట్టడాన్ని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి( తీవ్రంగా ఖండించారు. రైతుల సమస్యను డైవర్ట్ చేయడానికి చంద్రబాబు సర్కార్ చేయిస్తున్న మరో దుర్మార్గమని ఎక్స్‌లో మండిపడ్డారాయన. చంద్రబాబు గారూ.. పొగాకు పంటకు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతుంటే, వారిని పరామర్శించి



భరోసా ఇవ్వడానికి ప్రకాశం జిల్లా పొదిలి నేను వెళ్తే, ఆ కార్యక్రమాన్ని డైవర్ట్ చేయడానికి మీరు కుట్ర చేయడం భావ్యమా?. రైతులను పరామర్శించే ఈ కార్యక్రమానికి సంఘీభావంగా దాదాపు 40 వేలమంది రైతులు, ప్రజలు తరలివస్తే, మేం వెళ్తున్న మార్గంలో మీరు 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారిని ఉసిగొల్పి, రాళ్లు విసిరి గలాటా చేయించారు. కాని ప్రజలు, రైతులు ఆ పన్నాగాన్ని అర్థం చేసుకుని అత్యంత సంయమనంతో వ్యవహరించారు.

వివరాలు 2లో..

## వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

- తల్లికి వందనంపై వైసీపీ ఆరోపణలు
- రూ.13 వేలు ఇచ్చి మిగతా రూ.2 వేలు లోకేశ్ జేబులోకి వెళ్లాయని ఆరోపణ
- తీవ్రంగా స్పందించిన మంత్రి సవిత
- ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని ఫైర్

వివరాలు 2లో..



## పాముులేరు వాగులో ఇద్దరు యువకులు గల్లంతు....

### ఎస్డీఆర్ఎఫ్ బృందాలు గాలింపు చర్యలు... మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ....

**దేవీపట్నం/మారేడుమిల్లి,పెన్ పవర్,జూన్14:** అల్లూరి సీతారామరాజు జిల్లా మారేడుమిల్లి మండలం పాములేరు వాగులో శనివారం మధ్యాహ్నం ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. విజయవాడకు చెందిన పదిమంది స్నేహితులతో మారేడుమిల్లి విహారయాత్రకు వచ్చి పాములేరు వాగులో స్నానం చేస్తుండగా సాదీష్(23),రవితేజ(30) గల్లంతు అయ్యారని మారేడుమిల్లి సీఐ గోపాలకృష్ణ తెలిపారు.తోటి స్నేహితులు వారిని రక్షించేందుకు ప్రయత్నించి విఫలం అయ్యారని పేర్కొన్నారు.ఎస్డీఆర్ఎఫ్ బృందాలు,సహకారంతో మారేడుమిల్లి పోలీసులు,గాలింపు చర్యలు చేపట్టామని సీఐ అన్నారు.



## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!




- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడి అవతారం
- మున్సిపల్ ఆఫీస్ నుంచి గాంధీనగర్‌కు స్వయంగా చెత్త వాహనం డ్రైవింగ్
- ఇంటింటికీ తిరుగుతూ పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పన
- పారిశుద్ధ్య కార్మికుల పనితీరును నేరుగా పరిశీలించిన ఎమ్మెల్యే

పెన్ పవర్ డెస్క్:నల్గొండ జిల్లా మిర్యాలగూడలో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పారిశుద్ధ్య కార్మికుడిగా మారి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరిచే దిశగా ఆయన ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. శనివారం ఉదయం మున్సిపల్

వివరాలు 2లో..

## జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

### వైసీపీ ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు, మరో 15 మంది అరెస్ట్

- ఈ నెల 11న పొదిలిలో పర్యటించిన జగన్
- వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు
- ఎమ్మెల్యే బూచేపల్లికి పోలీసుల నోటీసులు, కొనసాగుతున్న అరెస్టులు

పెన్ పవర్ డెస్క్: ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ పర్యటన సందర్భంగా జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. అంతేకాకుండా, మరో 15 మంది వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

వివరాలు 2లో..



## విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

### మోదీకి లేఖ రాసిన కేఏ పాల్

- అహ్మదాబాద్ లో ఘోర విమాన ప్రమాదం
- కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడిపై కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు
- పౌర విమానయాన శాఖకు రామ్మోహన్ నాయుడు తగరని పాల్ అభిప్రాయం
- మంత్రి ఉత్సాహవంతుడే అయినా, అనుభవం, పరిణతి లేవని వ్యాఖ్య
- సున్నితమైన, సాంకేతిక శాఖ నిర్వహణ కష్టమని పేర్కొన్న పాల్
- ఆ శాఖను రామ్మోహన్ నుంచి వెనక్కి తీసుకోవాలని ప్రధాని మోదీకి సూచన



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజధాని ఏంటంటే?

వైసీపీ అధినేత జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అంటే లేదనే తెలుస్తుంది. రాష్ట్రం మరోసారి విభజన కాకుండా ఉండాలంటే మూడు రాజధానులు అవసరమని ఇప్పటికీ జగన్ నమ్ముతున్నారు. గత ఎన్నికలకు మూడు రాజధానుల నినాదంతోనే వైఎస్ జగన్ వెళ్లారు. అయితే మూడు ప్రాంతాల ప్రజలు జగన్ పార్టీని ఆదరించలేదు. దీంతో రాజధాని అమరావతి అంశం మూడు ప్రాంతాల్లో పనిచేసిందని వైసీపీ నేతలు కూడా నమ్ముతున్నారు. ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, పశ్చిమ గోదావరి, ప్రకాశం జిల్లాలకు చెందిన వైసీపీ నేతలు అమరావతిని రాజధానిగా కొనసాగిస్తే గెలిచే వారమని చెబుతున్నారు. మాజీ మంత్రి జోగి రమేష్ వంటి వారయితే మూడు రాజధానుల కథ ముగిసిందన్నట్లుగా మాట్లాడారు.

**అదే ప్రధాన కారణమయితే...**

అయితే గత ఎన్నికల్లో వైసీపీ దారుణంగా దెబ్బతినడానికి అమరావతి కారణం కాదని జగన్ అభిప్రాయపడుతున్నట్లు సమాచారం. అమరావతి రాజధాని అంశమే ప్రధానంగా మారితే ఇటు రాయలసీమ, అటు ఉత్తరాంధ్రలో ఎందుకు ఊడ్చుకుపోతామని ఎదురు ప్రశ్నిస్తున్నారట. అసలు గత ఎన్నికలలో ఓటమికి అమరావతి కారణం మాత్రం కాదని, ఓట్ల శాతం ఒక్కసారిగా పెరగడంతో పాటు ఈవీఎంల వల్లనేనని జగన్ ఇప్పటికీ అభిప్రాయపడుతున్నారని తెలిసింది. చంద్రబాబు నాయుడు కేవలం అమరావతి రాజధానికి మాత్రమే నిధులు ఖర్చు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కూడా అమలు చేయకపోవడం, ఇచ్చిన హామీలు కూడా అందచేయకపోవడం తమకు కలసి వస్తుందని అంటున్నారట.

**వేల కోట్లు పోసి...**

రాజధానిలో వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడమే కాకుండా, అక్కడ దశల వారీగా అభివృద్ధి చేయాల్సిన సమయంలో ఒక్కసారి అప్పులు చేసి నిధులు కుమ్మరించడాన్ని కూడా ఇతర ప్రాంతాల ప్రజలు తప్పుపడుతున్నారని జగన్ సీనియర్ నేతల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలిసింది. అందుకే వెన్నుపోటు దినం పిలుపు నిస్తే రాష్ట్రం నలుమూలల ఉత్తరాంధ్ర, రాయలసీమలోని అన్ని ప్రాంతాల్లో కార్యకర్తలు, ప్రజలు వెల్లువెత్తడానికి కూడా కారణం ప్రభుత్వం పెల్లుబుకుతున్న అసంతృప్తి మాత్రమేనని అంటున్నారట. వచ్చే ఎన్నికల్లో కూడా అమరావతి రాజధాని అని మ్యానిఫేస్టోలో పెట్టే అవకాశం మాత్రం కనిపించడం లేదు. అయితే అదే సమయంలో రాజధాని ప్రస్తావన లేకుండానే ఎన్నికలకు వెళ్లడం మంచిదన్న అభిప్రాయంలో ఉన్నారని తెలిసింది.

**మం నలభై వేల ఎకరాలను...**

రాజధాని అమరావతి నిర్మాణ పనులు ఎన్ని నిధులు వెచ్చించినా నాలుగేళ్లలో పనులు పూర్తి కావని, అయితే కొన్ని కీలక సంస్థలను మాత్రం ఇతర ప్రాంతాలకు తరలించడంతో పాటు రాజధానికి మరో నలభై వేల ఎకరాలను సేకరించడం కూడా అనవసరమన్న అభిప్రాయంలో వైఎస్ జగన్ ఉన్నారని చెబుతున్నారు. రాజధాని అంశంపై ఎవరూ మాట్లాడవద్దని కూడా సీనియర్ నేతలకు జగన్ సూచించినట్లు తెలిసింది. దీనిపై పార్టీ స్టాండ్ తాను మాత్రమే ప్రకటిస్తానని, అది అందరికీ ఆమోదయోగ్యంగానే ఉంటుందని చెబుతున్నారు. అంతే తప్ప ఇప్పుడు ప్రచారం జరుగుతున్నట్లు మూడు రాజధానుల నుంచి వెనక్కు మళ్లారని మాత్రం అనుకోవద్దని కూడా జగన్ చెబుతుండటం విశేషం.

### నా తండ్రి ఇలాగే మరణించారు..

# వారి బాధను అర్థం చేసుకోగలను

- మొదటి పేజీ తరువాయి

పౌర విమానయాన శాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ దుర్ఘటనపై శనివారం ఆయన ఢిల్లీలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ప్రమాదం జరిగిన వెంటనే సహాయక చర్యలు ముమ్మరంగా చేపట్టామని, గుజరాత్ ప్రభుత్వం, పౌర విమానయాన శాఖ సమన్వయంతో పనిచేశాయని తెలిపారు. "ఘటన జరిగిన వెంటనే మంటలను అదుపులోకి తెచ్చి, మృతదేహాలను తరలించాం. ఈ దుర్ఘటనపై తక్షణమే దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీని ఏర్పాటు చేశాం. అవసరమైతే ఈ కమిటీలో మరికొంత మంది సభ్యులను కూడా చేర్చుతాం" అని వివరించారు.శుక్రవారం సాయంత్రం ఘటనా స్థలంలో విమాన బ్లాక్‌బాక్స్ లభ్యమైందని, దానిని విశ్లేషించిన తర్వాత ప్రమాదానికి గల కారణాలపై పూర్తి స్పష్టత వస్తుందని ఆయన తెలిపారు. "బ్లాక్ బాక్స్‌లో ఏముందో తెలుసుకోవడానికి ఎదురుచూస్తున్నాం" అని పేర్కొన్నారు.దర్యాప్తు ప్రక్రియ గురించి వివరిస్తూ, "హోంశాఖ సెక్రెటరీ ఆధ్వర్యంలో మరో ప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశాం. ఇందులో వివిధ రంగాలకు చెందిన నిపుణులు, ప్రత్యేక అధికారులు సభ్యులుగా ఉంటారు. సంపూర్ణ దర్యాప్తు జరిపేందుకు ఈ కమిటీ దోహదపడుతుంది. నిపుణుల విచారణ పూర్తయిన తర్వాత, తగిన సమయంలో మీడియాకు అన్ని వివరాలు వెల్లడిస్తాం. రెండు నెలల్లోగా విచారణ పూర్తవుతుందని ఆశిస్తున్నాం. అంతేకాకుండా, బోయింగ్ 787 సిరీస్ విమానాలను తరచూ తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేశాం" అని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుడిగా మారిన మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి!

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయం నుంచి గాంధీనగర్ వరకు చెత్త సేకరణ వాహనాన్ని ఆయనే స్వయంగా నడుపుకుంటూ వెళ్లారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాలినడకన ఇంటింటికీ తిరుగుతూ పారిశుద్ధ్యం యొక్క ప్రాముఖ్యతను స్థానికులకు తెలియజేశారు. ప్రజల నుంచి చెత్తను సేకరించారు. అంతకుముందు, పారిశుద్ధ్య కార్మికులు ఎలా పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు వారి పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. మిర్యాలగూడను ఒక పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఆయన కోరారు.

# ఆపరేషన్ సిందూర్ అనంతరం తొలిసారి విదేశీ పర్యటనకు వెళుతున్న ప్రధాని మోదీ

దేశంలో ఇటీవల చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడం తెలిసిందే. ఈ కీలక పరిణామం అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన తొలి విదేశీ పర్యటనకు శ్రీకారం చుట్టారు. జూన్ 15 నుంచి 19వ తేదీ వరకు ఆయన సైప్రస్, కెనడా, క్రొయేషియా దేశాల్లో పర్యటించనున్నారు. 'ఆపరేషన్ సిందూర్' ఇచ్చిన నూతనోత్సాహంతో ప్రధాని చేపడుతున్న ఈ యాత్ర, అంతర్జాతీయంగా భారత్ ప్రాముఖ్యతను మరింత పెంచుతుందని దౌత్య వర్గాలు భావిస్తున్నాయి. ఈ పర్యటన వివరాలను విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) శనివారం అధికారికంగా ప్రకటించింది.

**సైప్రస్ పర్యటన**

పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ తొలుత జూన్ 15, 16 తేదీలలో సైప్రస్‌లో ఉంటారు. ఆ దేశ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడెస్ ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ పర్యటన ఖరారైంది. విశేషమేమిటంటే, రెండు దశాబ్దాల తర్వాత ఒక భారత ప్రధాని సైప్రస్‌ను సందర్శించడం ఇదే మొదటిసారి. నికోసియాలో అధ్యక్షుడు క్రిస్టోడౌలిడెస్‌తో ప్రధాని మోదీ ఉన్నత స్థాయి చర్చలు జరుపుతారు. అనంతరం లిమాసోల్‌లో ప్రముఖ పారిశ్రామికవేత్తలతో సమావేశం కానున్నారు. ఈ భేటీలు మధ్యధరా ప్రాంతం మరియు యూరోపియన్ యూనియన్‌తో భారతదేశపు వ్యూహాత్మక బంధాలను కొత్త శిఖరాలకు చేర్చుతాయని ఆశిస్తున్నారు.

**కెనడాలో జీ-7 సదస్సు**

ఆ తర్వాత, జూన్ 16, 17 తేదీల్లో కెనడాలోని కాననాస్కిస్‌లో జరిగే ప్రతిష్ఠాత్మక జీ-7 శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీ పాల్గొంటారు. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ఆహ్వానం మేరకు ఆయన ఈ సదస్సుకు హాజరవుతున్నారు. ప్రధాని మోదీ జీ-7 సదస్సులో పాలుపంచుకోవడం ఇది వరుసగా ఆరోసారి కావడం గమనార్హం. ఈ వేదికపై ఇంధన భద్రత, ఆధునిక సాంకేతికత, కృత్రిమ మేధ (ఏఐ)-ఇంధన రంగాల అనుసంధానం, క్వాంటం టెక్నాలజీ వంటి కీలక అంశాలపై ప్రధాని తన అభిప్రాయాలను పంచుకుంటారు. పలు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు కూడా నిర్వహించనున్నారు.

**చారిత్రక క్రొయేషియా పర్యటన**

ఈ విదేశీ పర్యటన చివరి అంకంలో, జూన్ 18న ప్రధాని మోదీ క్రొయేషియాను సందర్శిస్తారు.

క్రొయేషియా ప్రధాని ఆండ్రెజ్ ప్లెన్కోవిక్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరగనుంది. ఒక భారత ప్రధాని క్రొయేషియాలో పర్యటించడం ఇదే ప్రప్రథమం కావడంతో దీనికి చారిత్రక ప్రాధాన్యత ఏర్పడింది. భారత్-క్రొయేషియా సంబంధాలలో ఇదొక సువర్ణాధ్యాయమని విదేశీ వ్యవహారాల శాఖ అభివర్ణించింది. ఈ పర్యటన ద్వారా యూరోపియన్ యూనియన్‌లోని ముఖ్య దేశాలతో భారత్ సంబంధాలు మరింత పటిష్టం అవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# ఇజ్రాయెల్- ఇరాన్ ఉద్రిక్తతలు

పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు ప్రపంచ ఇంధన మార్కెట్లను కుదిపేశాయి. ఇరాన్‌లోని అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడంతో ముడి చమురు ధరలు అమాంతం పెరిగాయి. కీలకమైన పశ్చిమాసియా ప్రాంతం నుంచి చమురు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్న ఆందోళనలతో, బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర శనివారం బ్యారెల్‌కు 6 డాలర్లకు పైగా పెరిగి, ఐదు నెలల గరిష్ఠ స్థాయి 78 డాలర్లకు చేరింది. ఇరాన్ కూడా టెల్ అవీవ్‌పై దాడులకు దిగడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. ఈ పరిణామాల వల్ల ఇంధన వ్యయాలు పెరిగి, రవాణా ఖర్చులు కూడా అధికమవుతాయి. ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న భయాలతో అమెరికా స్టాక్ మార్కెట్లు కూడా పతనమయ్యాయి. ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ విశ్లేషకుల ప్రకారం, ఈ దాడులు సమీప భవిష్యత్తులో చమురు, గ్యాస్ ధరల పెరుగుదలకు దోహదపడినప్పటికీ, చమురు ఎగుమతులపై ప్రత్యక్ష ప్రభావం పడితే తప్ప ఈ ధరల ఒత్తిడి నిలకడగా ఉండకపోవచ్చు. "గతంలో ఇరాన్, ఇజ్రాయెల్ పరస్పరం దాడులు చేసుకున్నప్పుడు కూడా ధరలు పెరిగాయి, కానీ పరిస్థితి అదుపులోకి వచ్చి, చమురు సరఫరాపై ప్రభావం లేదని తేలగానే తగ్గాయి" అని ఎస్ పీ గ్లోబల్ కమోడిటీ ఇన్‌సైట్స్ స్వల్పకాలిక చమురు విశ్లేషణ విభాగం హెడ్ రిచర్డ్ జోస్విక్ ఏఎన్ఐ వార్తా సంస్థకు తెలిపారు. భారత్ నేరుగా ఇరాన్ నుంచి పెద్ద మొత్తంలో చమురును దిగుమతి చేసుకోకపోయినప్పటికీ, తన అవసరాల్లో దాదాపు 80 శాతం దిగుమతులపైనే ఆధారపడుతుంది. ఇరాన్, అరేబియా ద్వీపకల్పం మధ్య ఉన్న స్ట్రెయిట్ ఆఫ్ హార్ముజ్, ప్రపంచ ఎల్ఎన్‌జి వాణిజ్యంలో దాదాపు 20 శాతం, గణనీయమైన ముడి చమురు ఎగుమతులకు కీలక మార్గం. ఈ మార్గంలో ఏదైనా అంతరాయం ఏర్పడితే, భారత్‌కు ప్రధాన సరఫరాదారులైన ఇరాక్, సౌదీ అరేబియా, యూఏఈల నుంచి చమురు రవాణాకు ఆటంకం కలగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది భారత ఎగుమతులపై కూడా సమయం, వ్యయాల పరంగా ప్రభావం చూపుతుందని వారు హెచ్చరిస్తున్నారు. గతంలో ఈ కీలక మార్గాన్ని అడ్డుకుంటామని ఇరాన్ హెచ్చరించిన సందర్భాలున్నాయి. అయితే, ఒపెక్ ప్లస్ దేశాలు జూలైలో ఊహించిన దానికంటే అధిక ఉత్పత్తి పెంపును ప్రకటించడంతో, ప్రాథమికంగా చమురు మార్కెట్లు బాగానే సరఫరా అవుతున్నాయని, ఇరాన్ సరఫరా కోతలను కూడా సర్దుబాటు చేయవచ్చని ఎంకే గ్లోబల్ అనే ఆర్థిక సేవల సంస్థ నివేదిక పేర్కొంది. ప్రస్తుతానికి, మార్కెట్లు అప్రమత్తంగా ఉన్నాయి.

# కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం

- మొదటి పేజీ తరువాయి

ఎవరైనా దుండగులు ఉద్దేశపూర్వకంగా నిప్పుపెట్టారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గతంలో కూడా ఇలాంటి దుశ్చర్యలు జరిగాయని మందిర నిర్వాహకుల్లో ఒకరైన ప్రభుదాస్ పోలీసులకు వివరించారు.ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నేడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కూర్మ గ్రామంలో అగ్ని ప్రమాదం దురదృష్టకరం అని పేర్కొన్నారు. సమగ్ర దర్యాప్తు జరిపి, నిజానిజాలు నిగ్గు తేల్చాలని పోలీసు యంత్రాంగాన్ని ఆదేశించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు. "ఆధునిక హంగులు లేకుండా అధ్యాత్మిక చింతనతో జీవించేలా తీర్చిదిద్దుకున్న కూర్మ గ్రామం అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరం. శ్రీకాకుళం జిల్లా హిరమండలం సమీపంలోని కూర్మ గ్రామంలో చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై పోలీసులు లోతుగా విచారణ చేయాలని సంబంధిత యంత్రాంగానికి సూచనలు చేశాను. ఈ ఘటనపై అనుమానాలు వ్యక్తమవుతున్న తరుణంలో ఆ కోణంలోనూ దర్యాప్తు చేపట్టాలి. కూర్మ గ్రామంలో ప్రస్తుత పరిస్థితిపై

జిల్లా అధికారులతో మాట్లాడి, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాము. సనాతన ధార్మిక జీవనం కోసం ఇస్కాన్ ఆధ్వర్యంలో ఈ గ్రామం ఏర్పాటైంది. కూర్మ గ్రామవాసులు యాంత్రిక జీవన విధానాలకు భిన్నంగా మట్టి ఇళ్ళల్లో ఉంటూ ప్రకృతి వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నారు. వేద విద్యను అభ్యసించే చిన్నారులు సంస్కృతం, తెలుగు, హిందీ, ఆంగ్లం అనర్గళంగా మాట్లాడుతూ ఉంటారు. వర్తమాన కాలంలో విశిష్టంగా ఉన్న ఈ గ్రామం పునరుద్ధరణపై దృష్టి సారించాలి" అని పవన్ స్పష్టం చేశారు.

# జగన్ పర్యటనలో రాళ్ల దాడి...

- మొదటి పేజీ తరువాయి

ఈనెల 11వ తేదీన మాజీ జగన్ పొదిలి పర్యటనకు వచ్చినప్పుడు శాంతిభద్రతలకు తీవ్ర విఘాతం కలిగిందని పోలీసులు గుర్తించారు. వైసీపీ కార్యకర్తలు రాళ్లు, చెప్పులతో దాడికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. జగన్ పర్యటన రోజున వైసీపీ కార్యకర్తలు బారికేడ్లను తొలగించి బలవంతంగా తోసుకుని వచ్చారని పొదిలి సీఐ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే బూచేపల్లికి నోటీసులు ఇచ్చామని వెల్లడించారు.

నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు వాహనాలు హెలీప్యాడ్ వరకు వచ్చాయని, పట్టణంలో శాంతియుతంగా ఉన్న ఇతర పార్టీల కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడికి ప్రయత్నించి చెప్పులు, రాళ్లు విసిరారని నోటీసులో పేర్కొన్నట్టు వివరించారు. ఈ దాడుల్లో పోలీసులు కూడా గాయపడ్డారని, వారి విధులకు ఆటంకం కలిగించారని తెలిపారు. పొగాకు బోర్డు కార్యాలయంలోకి కూడా కార్యకర్తలు చొరబడి బేళ్లను తొక్కి ఆస్తినష్టం చేశారని ఆరోపించారు. జరిగిన ఘటనలకు బాధ్యత వహించాల్సిన స్థాయిలో ఉన్నందున, మీపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యేను నోటీసు ద్వారా కోరినట్లు సీఐ వివరించారు.

**అరెస్టుల పర్వం**

మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి అరెస్టుల పర్వం కొనసాగుతోంది. శుక్రవారం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు, శనివారం మరో 15 మందిని అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో అరెస్టయిన వారి సంఖ్య 24కు చేరింది. మరికొందరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

# అందుకే జగన్ అంటే నమ్మకం... బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు

- మొదటి పేజీ తరువాయి

ముందు ఇచ్చిన హామీలకు, అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్న తీరుకు పొంతన లేదని ఆమె విమర్శించారు.సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని, వాటి గురించి ప్రశ్నిస్తే నాలుక మందమని అనుకోవాల్సి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇటీవల చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ రోజా ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు గారిని సూటిగా ప్రశ్నిస్తున్నా. ప్రతి విద్యార్థి తల్లికి 'తల్లికి వందనం' పథకం కింద రూ.15 వేలు చొప్పున ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ, ఇప్పుడు అడ్డగోలు షరతులు విధిస్తూ కొందరికే ఈ పథకాన్ని పరిమితం చేశారు. తల్లులను మోసం చేసిన మిమ్మల్ని ఏమనాలి బాబు గారూ?" అంటూ రోజా నిలదీశారు.ఎన్నికల్లో రాజకీయ ప్రయోజనాల కోసం ఆచరణ సాధ్యం కాని హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో పథకాన్ని నీరుగార్చడం చంద్రబాబు ప్రభుత్వానికి అలవాటుగా మారిందని ఆమె ఆరోపించారు. సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూనే, మరోవైపు షరతులతో వాటికి కోతలు విధిస్తున్నారనేది వాస్తవం కాదా? అని ఆమె ప్రశ్నించారు.ముఖ్యంగా 'తల్లికి వందనం' పథకం విషయంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల తల్లులను పూర్తిగా అనర్హులుగా చేయడం దారుణమని రోజా అన్నారు. "గతంలో జగనన్న హయాంలో కేంద్రీయ విద్యాలయాల్లో చదువుతున్న ప్రతి విద్యార్థి తల్లికి 'అమ్మ ఒడి' పథకం ద్వారా లబ్ధి చేకూర్చాం. ఆ వివరాలు ప్రభుత్వం దగ్గర అధికారికంగా ఉన్నాయి. కానీ, ఇప్పుడు పథకాన్ని ఎగ్గొట్టే కుట్రతో యూడైస్ ప్లస్ (%ఖణ×ూజు ౖశ్రీబం%) నుంచి కేవీ సంస్థలను కట్ చేసినట్టు తెలుస్తోంది. దీనివల్ల తాము తల్లికి వందనం పథకానికి దూరమవుతున్నామని తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు" అని రోజా తెలిపారు.పేరుకు అందరికీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెబుతూ, మరోవైపు ఇలా లబ్ధిదారులను తగ్గించడం ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిదర్శనమని ఆమె విమర్శించారు. ఇలాంటి చర్యల వల్ల కూటమి ప్రభుత్వం భవిష్యత్తులో ఇంకెన్ని కోతలు విధిస్తుందోననే ఆందోళన ప్రజల్లో ఉందని రోజా వ్యాఖ్యానించారు. "అందుకే జగన్ అంటే నమ్మకం, బాబు అంటే మోసం అని ప్రజలు అనుకుంటున్నారు" అని పేర్కొన్నారు. ఈ మేరకు రోజా ట్వీట్ చేశారు.

## రైతులను రౌడీలుగా చూపిస్తూ కేసులా?

- మొదటి పేజీ తరువాయి

హింసను సృష్టించడానికి మీరు పంపిన ఆ 40 మంది చేసిన దుశ్చర్యలపైన.. అక్కడున్న 40 వేల మంది ప్రజలు, రైతులు ప్రతిస్పందించి ఉంటే ఏం జరిగి ఉండేది?. రైతుల సమస్యలపై గొంతెత్తితే దాన్ని డైవర్ట్ చేయడానికి మీరు ఇలా చేయించడం దుర్మార్గం కాదా?.. పైగా ఉల్టా రాళ్లు మీవాళ్లు విసిరితే, మీరు ఉసిగొల్పిన మీ కార్యకర్తలు గొడవలు చేసే ప్రయత్నం చేస్తే, అన్యాయంగా రైతులపై, ప్రజలపై కేసులు పెడతారా?. ఆ కార్యక్రమానికి వచ్చిన రైతులను, ప్రజలను రౌడీలుగా అభివర్ణించడం మీ దిగజారుడుతనం కాదా చంద్రబాబు గారూ?. రోమ్ చక్రవర్తి ఫిడేలు వాయించినట్టుగా%ెూ%, రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది" అని వైయస్ జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

# విమానయాన శాఖ మంత్రిగా రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదు..

అహ్మదాబాద్ లో సంభవించిన ఘోర విమాన ప్రమాదం నేపథ్యంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిపై ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎంతో క్లిష్టమైన పౌర విమానయాన శాఖను నిర్వహించేందుకు రామ్మోహన్ నాయుడు సమర్థుడు కాదని, ఆయనకు తగినంత అనుభవం లేదని పాల్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఆయన ఒక సూచన చేశారు.పౌర విమానయాన శాఖ ఎంతో క్లిష్టమైనదని, దానిని నిర్వహించడానికి అపారమైన నైపుణ్యం, పరిణతి, అనుభవం అవసరమని కేఏ పాల్ అన్నారు. 37 ఏళ్ల రామ్మోహన్ నాయుడు ఉత్సాహవంతుడు, చిత్తశుద్ధి కలిగిన వ్యక్తి అయినప్పటికీ, ఈ కీలక శాఖను నడిపించడానికి అవసరమైన సామర్థ్యం ఆయనకు ఇంకా రాలేదని పాల్ పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఇంతటి సున్నితమైన, సాంకేతికంగా అత్యంత కీలకమైన శాఖ బాధ్యతల నుంచి రామ్మోహన్ నాయుడిని తప్పించాలని ఆయన ప్రధానమంత్రికి సూచించారు.

విమానయాన రంగం అనేక సవాళ్లతో కూడుకున్నదని, దానికి తగిన అనుభవజ్ఞులను మంత్రిగా నియమించాల్సిన అవసరం ఉందని పాల్ పరోక్షంగా తెలిపారు.

### వైసీపీ ఆరోపణలు నిరూపిస్తే

# ఎమ్మెల్యే, మంత్రి పదవికి రాజీనామా చేస్తా

తల్లికి వందనం పథకంపై వైసీపీ చేస్తున్న ఆరోపణలను నిరూపిస్తే తాను ఎమ్మెల్యే, మంత్రి పదవులకు రాజీనామా చేస్తానని, ఒకవేళ నిరూపించలేకపోతే పులివెందుల ఎమ్మెల్యే పదవికి జగన్ రాజీనామా చేయగలరా? అని బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.'తల్లికి వందనం' పథకం కింద కేటాయించిన నిధులలో రూ.2 వేలు నారా లోకేశ్ జేబుల్లోకి వెళ్లాయని వైసీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై మంత్రి సవిత ఘాటుగా స్పందించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే వైసీపీ ఇలాంటి ఆరోపణలు చేస్తోందని, కానీ ప్రజలు ఇప్పటికే వారిని పక్కనపెట్టారని, ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకపోవడమే దీనికి నిదర్శనమని అన్నారు.

**'తల్లికి వందనం'తో తల్లుల ఖాతాల్లోకి నేరుగా నిధులు**

ఎన్డీయే ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేసి మాట నిలబెట్టుకున్నారని సవిత తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా రూ.8,745 కోట్లు జమ చేశామని, దీంతో తల్లిదండ్రులు, పిల్లలు సంతోషంగా ఉన్నారని వివరించారు.

ఒక్కో విద్యార్థికి రూ.15 వేలు ఇస్తుండగా, అందులో రూ.2 వేలు పాఠశాల అభివృద్ధికి, మిగిలిన రూ.13 వేలు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. "ఇంట్లో ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, ఐదుగురుంటే రూ.65 వేలు అందజేశాం. ఒక కుటుంబంలోని ముగ్గురు ఆడబిడ్డలకు ఈ పథకం అందడంతో వారు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు" అని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తూ కూడా ఈ పథకాన్ని అమలు చేయడం గొప్ప విషయమని, ఇందులో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్ ల కృషి ఎనలేనిదని ప్రశంసించారు.

గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికీ అమ్మఒడి ఇస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక మాట మార్చి ఒకరికే పరిమితం చేసిందని మంత్రి సవిత ఆరోపించారు. "జగన్ గారు ఎన్నికల ముందు 'నా చెల్లెమ్మలు, నా ఆడపడుచులు, వారి బిడ్డలకు నేను మేనమామ' అని చెప్పుకున్నారు. అధికారంలోకి వచ్చాక కంసమామగా మారారు. 2022-23లో కేవలం 42 లక్షల 61 వేల మందికే రూ.5,500 కోట్లు ఇచ్చారు. మేము అదనంగా దాదాపు 25 లక్షల మందికి లబ్ధి చేకూర్చాం" అని సవిత వివరించారు.

## అశ్వవాహనంపై కల్కి అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడు



**తిరుపతి పెన్ పవర్ జూన్ 14 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి 7.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు కల్కి అలంకారంలో అశ్వవాహనంపై విహరించి భక్తులను అనుగ్రహించారు. సా. 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 07.00 – 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

**జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం :**

జూన్ 15 ఆదివారం ఉదయం 08.00– 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 – 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 – 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00– 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 – 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.




## మామిడి రైతులకు 168 కోట్ల రూపాయలు సబ్సిడీ

### రాష్ట్ర వ్యవసాయ, సహకార అనుబంధ రంగాల శాఖ మంత్రి కె.అచ్చంనాయుడు



**చిత్తూరు, పెన్ పవర్ జూన్ 14 :** రాష్ట్ర ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి సబ్సిడీ రూపంలో 168 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ అనుబంధ రంగాల శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు తెలిపారు. జిల్లాలో ఒక్కరోజు అనగా శని వారం పర్యటనలో భాగంగా చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలంలో గొల్లమడుగు నందు మామిడికాయల నిల్వ ఉంచిన పండ్ల యూనిట్ను పరిశీలించుచున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, ఎంపీ డి.ప్రసాద్ రావు, హార్ట్ కల్చర్ సెక్రెటరీ రాజశేఖర్ బాబు, ఆర్టికల్చర్ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. కంపెనీ నందు మామిడికాయ ప్రాసెస్ యూనిట్లను పరిశీలించారు. మామిడికాయ జ్యూస్ ఎలా తయారవు తాదో పరిశీలించారు అనంతరం పల్లూరు నందు మామిడి రైతులతో ముచ్చటించారు. అనంతరం జరిగిన సమావేశంలో మంత్రివర్యులు మాట్లాడుతూ రైతులను అన్ని విధాల ఆదుకోవడానికి తెలుగు దేశ ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక ఆలోచనతో మామిడి రైతులను ఆదుకోవడానికి ఈరోజు కంపెనీలతో చర్చించి ఒక ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు వివిధ కంపెనీలు 8 రూపాయలకే కేజీ మామిడి పండ్లు ధర నిర్ణయించడం జరిగిందని 4 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ రూపం లో రైతులకు వారి వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరుగు తుందని తెలిపారు. రైతుల స్వేచ్ఛగా వారు పండించిన మామిడి పంటను, మండీళ్లలో గాని, మార్కెట్లో గాని అమ్ముకోవచ్చునని తెలిపారు, సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు చివరి కాయ వరకు విక్రయించుకోవచ్చునని. 2019వ సంవత్సరంలో జిల్లాలో మామిడి ధర తెలుగుదేశం ప్రభుత్వమే 7.50 పైసలకు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. రైతులు నాణ్యమైన మామిడికాయలను కంపెనీలకు సరఫరా చేయాలని ఆదేశించారు. మామిడి రైతులకు 168 కోట్ల రూపాయల సబ్సిడీ రూపంలో అందజేస్తున్నామని మంత్రివర్యులు తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేయుచున్నాడని తెలిపారు. రైతులు మార్కెట్ రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద మామిడికాయలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ప్రస్తుతం 22 మెట్రిక్ టన్నులు మామిడికాయలను కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను

# నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది

### పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



**తిరుపతి, పెన్ పవర్ జూన్14 :** కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సూపర్ సిక్స్ లోని పలు హామీలను ఒకటి తర్వాత ఒకటి అమలు చేస్తోందని, పెద్ద ఎత్తున సంక్షేమ మరియు అభివృద్ధి కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన సేవలను కనీస సౌకర్యాల కల్పనకు కట్టుబడి ఉన్నామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం రామాపురం డంపింగ్ యార్డ్ ను మున్సిపల్ శాఖ మంత్రి గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ, యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ మున్సిపల్ అధికారులు తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రంలో గత ప్రభుత్వం వదిలి వెళ్ళిన 85 లక్షల టన్నుల లెగసినీ, గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలతో 10 లక్షల కోట్ల రూపాయలు అప్పులను ఈ ప్రభుత్వానికి వదిలేసి వెళ్లారు అని అన్నారు. మన ముఖ్యమంత్రి విజన్ ఉన్న నాయకుడు అని, గతంలోనే చంద్రబాబు నాయుడు గారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పుడు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని అమలు చేశారని, అలాగే 2014–19 సంవత్సరంలో స్వచ్చాంధ్ర కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందనీ, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలను అనేక కార్యక్రమాలు చేశామని, అనేక పరికరాలు కూడా మున్సిపాలిటీలకు ఇవ్వడం జరిగిందని, గత ప్రభుత్వం వాటిని పక్కన పడేసిందనీ, ఇప్పటి మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అక్టోబర్ రెండవ తేదీ మచిలీపట్నంలో ప్రకటించారనీ 365 రోజుల్లో ఈ రాష్ట్రంలో ఉన్న 85 లక్షలు టన్నుల చెత్తను క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు.

అందులో భాగంగా పలు సార్లు సమావేశాలు, స్వచ్చాంధ్ర కార్యక్రమాలు చేపట్టామని, అలాగే చెత్తను క్లియర్ చేయడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు 45 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడం జరిగిందని ఇంకనూ రాబోయే మూడు నెలలలో 35 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేయడానికి వేగవంతంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మన తిరుపతి జిల్లా తీసుకుంటే జిగ్మా అనే కంపెనీ ముందుకు వచ్చిందని వాళ్లు రోజుకు 900 టన్నుల లెగసి క్లియర్ చేస్తున్నారు. అయితే రోజుకు వారు 2700 టన్నులు క్లియర్ చేయాల్సి ఉందనీ, ఏవైతే మున్సిపాలిటీలలో రోజువారీగా క్లియర్ చేయవలసిన లెగసీకన్నా తక్కువ చేస్తున్నారో సమీక్షించినప్పుడు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించాలని జిల్లాల పర్యటనలో భాగంగా తిరుపతి జిల్లా కు రావడం జరిగింది తెలిపారు. పవర్ కనెక్షన్ లేదని కంపెనీ వారి తెలుపుతున్నారని, జనరేటర్ మీద చేపడుతున్నారని సమస్యను క్లియర్ చేయాలని తెలుపగా జెసి గారిని ఫాలో అప్ చేయాలని ఆదేశించామని, నాలుగైదు రోజుల్లో పవర్ కనెక్షన్ ఇస్తామని ఎస్ఈ apspdcl తెలిపారని అన్నారు. ఈ లెగసి క్లియరెన్స్ కార్యక్రమంలో కృషి చేస్తున్న అధికారులందరినీ, కంపెనీ తరువాయి 5లో..

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

### రక్త దాతలకు కృతజ్ఞతలు : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా




**కర్నూలు, పెన్ పవర్ జూన్ 14 :** రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణంలో వైద ఆరోగ్య శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రపంచ రక్త దాత దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో రక్తదానాన్ని ప్రోత్సహించేందుకు ప్రతి సంవత్సరం జూన్ 14న ప్రపంచ రక్త దాత దినోత్సవంగా జరుపుకుంటా మన్నారు. అన్ని దానాల కంటే ప్రాణాలను నిలిపే రక్తదానం చాలా గొప్పదన్నారు. రక్తదానం చేసిన వ్యక్తులను జూన్14న ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సన్మానం చేసుకుంటామన్నారు. అదే విధంగా వారి సేవలకు కృతజ్ఞతలు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు... రక్తదానం చేయడం ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిదన్నారు...ప్రపంచ రక్తదాతల దినోత్సవం థీమ్ ప్రతి సంవత్సరం మారుతూ ఉంటుందని, తమకు తెలియని వ్యక్తుల కోసం తమ రక్తాన్ని దానం చేసే నిస్వార్థ వ్యక్తులకు గుర్తింపుగా, ఈ సంవత్సరం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి కలిసి మనం ప్రాణాలను కాపాడుకుందాం" అనే థీమ్ తో ప్రపంచ రక్తదాతల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం 5 కోట్ల మందికి రక్తం అవసరం ఉందన్నారు. బ్లడ్ డొనేషన్ కేంద్రాల ద్వారా కేవలం 3.5 కోట్లు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు. ఇంకా 1.5 కోట్లు తరువాయి 5లో..

## జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి

# యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం

### - మంత్రి టి.జి.భరత్



**కర్నూలు, పెన్ పవర్ జూన్ 14 :** రాష్ట్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జిల్లాకు పరిశ్రమలు తీసుకుని రావడానికి, విద్యాభివృద్ధికి చాలా కృషి చేస్తున్నదని పరిశ్రమలు,వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. శనివారం ఉదయం కర్నూలు పట్టణ ఉస్మానియా కాలేజీ ఆవరణలో నిర్మించిన రాష్ట్రీయ ఉచ్చతర శిక్ష అభియాన్ (రూసా) ఆధ్వర్యంలో ఒక కోటి రూపాయలతో నిర్మించిన అదనపు తరగతుల భవనాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి టి.జి.భరత్. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు ,మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజీ విద్యార్థులు మరియు సిబ్బందిని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... ఉస్మానియా కళాశాల పూర్వపు విద్యార్థి అయిన నేను రాష్ట్ర మంత్రిగా రూసా నిర్మించిన అదనపు తరగతుల భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కళాశాలలోని సిబ్బంది అందరితోనూ నాకు పరిచయాలు ఉన్నాయని తెలిపారు. ఈ కళాశాలలో చదువుకున్న వారిలో చాలామంది విదేశాల్లో స్థిరపడ్డారని , రాజకీయాల్లో కూడా బాగానే రాణిస్తున్నారని తెలిపారు. ఈ కళాశాలలో మంచి అనుభవం ఉన్న సిబ్బంది ఉన్నారని విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజును ఉద్దేశించి లెక్చరర్ గా అనుభవం ఉన్న మీరు ఈ కాలేజీ విద్యార్థులకు లెక్చరర్ గా మరియు మెంబర్ ఆఫ్ పార్లమెంట్ గా ఉన్న మీ అనుభవాన్ని విద్యార్థులతో పంచుకోవాలని మంత్రి కోరారు .2018 వ సంవత్సరం లో మొదలుపెట్టిన ఈ భవనాలను రాష్ట్ర ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కాలంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ నిర్మాణ పనులని కూడా పూర్తి చేస్తామని తెలియజేశారు .గత ప్రభుత్వ ఐదు సంవత్సరాల కాలంలో అభివృద్ధి జరగలేదని తెలియజేశారు. జిల్లాలో పరిశ్రమలను తీసుకుని వచ్చి యువతకు ఉద్యోగాలు కల్పించే బాధ్యత మంత్రిగా తరువాయి 6లో..

## మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు బైక్‌లు అందజేత



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 14 :** దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ–బైక్ లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలో పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రాపిడో ఈ–బైక్‌లు పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ బైక్‌లు మంజూరు కాగా.. ఇందులో మొదటి విడతగా 20 బైక్‌లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లా డుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా రాపిడో ఈ బైక్‌లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు లక్ష 23 వేలు కాగా.. డౌన్ పేమెంట్ కింద 18 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.15 నుంచి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా... అందరికీ 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఇంట్లో ఇంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మబడి ఇస్తామని చెప్పి మోసం తరువాయి 6లో..

## రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం





**తిరుపతి పెన్ పవర్ జూన్ 14 :** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 09.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 7 – 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 – 8.55 గం.ల మధ్య రథారోహణం, 8.55– 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 09.00 – 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సా. 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించనున్నారు. రాత్రి 07.00 – 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించనున్నారు.

**జూన్ 15న చక్రస్నానం, ధ్వజావరోహణం :**

జూన్ 15 ఆదివారం ఉదయం 08.00– 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 – 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 – 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00– 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 – 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్



**తిరుపతి, పెన్ పవర్ జూన్ 14 :** యోగా అనేది ప్రతి ఒక్కరి దినచర్యలో భాగం కావాలి అని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఇందిరా మైదానం ఇండోర్ మల్టీస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరిగిన యోగా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ నరసింహాచారి, పాల్గొని యోగా చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మనము గడిచిన మే 21 నుంచి జూన్ 21 తారీకు వరకు యోగాంధ్ర క్యాంపెన్‌లో భాగంగా జూన్ 21న ప్రధానమంత్రి విశాఖపట్నం రానున్నారు అని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం భాగంగానే మూడు వారాల నుంచి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున యోగ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగిందన్నారు. మాస్టర్ ట్రైనర్స్‌ని ప్రతి విలేజ్ వార్డ్‌లో ఉన్నటువంటి అందరిని కూడా మనము ప్రజల్ని రిజిస్ట్రేషన్ చేసి వాళ్ళని సుమారుగా జిల్లాలో 6200 వెన్యూలను గుర్తించి అక్కడ మనము ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందన్నారు.

ఈరోజు 14న పెద్ద ఎత్తున 21 తారీకు రిహార్ సెల్ కార్యక్రమం కింద ఇరవై తారీఖున మనం జిల్లాలో రెండు 6200 వెన్యూలను నియోజకవర్గం, జిల్లా పరిధిలో యోగా కార్యక్రమాల ను యోగా ప్రోటోకాల్ కూడా ఆచరించడం జరిగింది అని తెలిపారు. పెద్ద ఎత్తున ప్రభుత్వ మరియు ప్రైవేటు కార్యాలయాల్లోనూ అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట పాఠశాల, కళాశాలలోని కాలేజ్ పిల్లలు అందరు కూడా జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పాల్గొనీ ఉన్నారని అని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో సుమారుగా తొమ్మిది లక్షలు సిటిజన్స్ కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగింది అని అన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న అందరిని కూడా దశలు వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ యోగా అనేది మన జీవితంలో ఒక దినచర్యలో భాగంగా అవ్వాలని ఉద్దేశంతో 21 తారీకు తర్వాత కూడా ప్రతి ఒక్క పౌరుడు కూడా యోగాన్ని వాళ్లు దినచర్యలో భాగంగా ప్రతిరోజు చేయాలనేది ఉద్దేశంతోనే గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే మన జిల్లాలో అత్యంత ప్రాముఖ్యమైనటువంటి ప్రదేశాల్లో మనం తరువాయి 5లో..

# పేదల ఇంట పండుగ వాతావరణం

### తల్లికి వందనం జమ,సర్వత్రా ఆనందం

### చంద్రబాబు చెప్పింది చేశారని హర్షం వ్యక్తం

### కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలి అని నినాదాలు



**పలమనేరు జూన్ 14,(పెన్ పవర్) :** నియోజకవర్గం లోని పేదల ఇంట పండుగ వాతావరణం నెలకొంది. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం నగదును జమ చేసింది. ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువు కుంటూ ఉంటే అంత మందికి తల్లికి వందనం పథకాన్ని వర్తింప జేయడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఇద్దరు పిల్లలుంటే 26 వేలు,ముగ్గురు పిల్లలకు 39వేలు, నలుగురు ఉన్నట్లయితే 52 వేలు,ఒక్కరుంటే 13 వేల చొప్పున తల్లుల ఖాతాల్లో జమ కాబడింది. పాఠశాలలు ప్రారంభమైన రోజే తల్లుల ఖాతాల్లో నగదు జమ కావడంతో చాలా చోట్ల సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎంపవన్ కళ్యాణ్ చిత్రపటాలతో పాటు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు స్థానిక ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించి పూలు చల్లి తమ హర్షం వ్యక్తం చేశారు. పలమనేరు పట్టణంలోని లక్ష్మీ నగర్ కాలనీలో పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికలకు ముందు చంద్రబాబు చెప్పింది చేశారంటూ కూటమినేతలకు పలువురు విద్యార్థుల తల్లులు జేజేలు పలికారు. అదే విధంగా ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం వర్ధిల్లాలని కూడా నినాదాలు చేశారు.

## ప్రజలందరి ఆరోగ్య శ్రేయస్సుకే యోగాంధ్ర



**పలమనేరు జూన్ 14,(పెన్ పవర్) :** ప్రజలందరి ఆరోగ్య శ్రేయస్సుకే యోగాంధ్ర కార్యక్రమం అని మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా ప్రజలందరినీ చురుకైన జీవనశైలిని అవలంబించడానికి మరియు ఆరోగ్య శ్రేయస్సుపై అవగాహన పెంపొందించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోగాంధ్ర -2025 నెలరోజుల ప్రచారాన్ని ప్రారంభించింది.యోగా యొక్క విశిష్టతను తెలియజేయుటలో భాగంగా శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాటశాల నందు మెగా యోగాడే కార్యక్రమాన్ని కమిషనర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి వార్డు సచివాలయాల పరిధిలోని 116 శిబిరాల యందు మెగా యోగా డే నిర్వహించమని ఆయన తెలిపారు. ఇందులో మునిసిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ,టి.పి.యెస్.ఇందిర,మెప్మా బాబా, యోగ ట్రైనర్లు,సి.ఓ.లు, ఆర్పీలు, మహిళా మండలి సంఘ సభ్యులు, కౌన్సిలర్లు కిరణ్,బిఆర్సీ కుమార్,కురభ సంఘ రాష్ట్ర డైరెక్టర్ సుబ్రహ్మణ్యం గౌడ్, ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, పురపాలక సంఘ సిబ్బంది,వార్డు సచివాలయాల సెక్రెటరీలు పాల్గొన్నారు.

## టిప్పర్-ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరు మృతి



**పలమనేరు జూన్ 14,(పెన్ పవర్) :** బైరెడ్డిపల్లి మండలం తీర్థం గ్రామం వద్ద టిప్పర్ -ద్విచక్ర వాహనం ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం తీర్థం గ్రామ సమీపాన బెంగళూరు టు చెన్నై హైవే పనులు జరుగుతూ ఉండడంతో టిప్పర్ల డ్రైవర్లు అతివేగంగా వస్తూ ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది.ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న మహమ్మద్ (28) బాబు (30) అక్కడికక్కడే మరణించగా,తీవ్రంగా గాయపడ్డ రఫిక్ (25)ను స్థానికుల సహాయంతో 108 వాహనం ద్వారా బైరెడ్డిపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు తెలిసింది.ఈ ప్రమాదంపై పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది.

## "తల్లికి వందనం పథకం" కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు వర్తింపజేయాలి



**తిరుపతి/పెన్ పవర్/ జూన్ 14 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన తల్లికి వందనం పథకం" కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు వర్తింపజేయాలి డిమాండ్ చేస్తూ తిరుపతిలో వేమన విజ్ఞాన కేంద్రంలో ఏపీ స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, ఎంప్లాయిస్ అండ్ టీచర్ వర్కర్స్ జేఏసీ చైర్మన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ గండికోట నాగ వెంకటేష్ యస్.జయచంద్ర డిమాండ్ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం, రూ.25,000 కంటే తక్కువ జీతం పొందే ఉద్యోగులందరికీ అన్ని సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని కూటమి నాయకత్వం ప్రకటించిన విషయం మాకు సంతోషాన్ని కలిగించింది. అయితే, ప్రస్తుతానికి కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు "తల్లికి వందనం" పథకం వర్తించకపోవడం వల్ల ఉద్యోగులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. ఇలాంటి ఉద్యోగులు తక్కువ జీతాలతో ప్రభుత్వ శాఖలలో నిబద్ధతతో సేవలందిస్తూ, తమ కుటుంబాలను పోషించడానికి అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిలో " తల్లికి వందనం" పథకం ద్వారా లభించే ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఎంతో మద్దతుగా మారుతుంది. ఇది చిరుద్యోగ కుటుంబాలకు కృతజ్ఞతాభావాన్ని వ్యక్తపరచే ఓ మానవీయ చర్యగా నిలుస్తుంది. కావున, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ మరియు ఆప్కాస్ ఉద్యోగులకూ తక్షణమే "తల్లికి వందనం" పథకాన్ని వర్తింపజేయాల్సిందిగా కోరుతున్నామన్నారు.

# చెక్ డ్యామ్‌ల నిర్మాణాన్ని చేపట్టాలి

### ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే



**పలమనేరు జూన్ 14,(పెన్ పవర్) :** కౌండిన్య నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్ ల నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.పట్టణంలోని తన కార్యాల యంలో శనివారం ఇరిగేషన్ అధికారులతో ఆయన సమావేశ మయ్యారు. కౌండిన్య పరివాహక ప్రాంతంలో 4 చెక్ డ్యామ్ లకు మరమ్మతులు, 7కొత్త చెక్ డ్యామ్ ల అవసరం ఉందని గతంలో గుర్తించి మొత్తం 11 చెక్ డ్యామ్ కొరకు ప్రభుత్వానికి నివేదికలు పంపడం జరిగిందని,ఆ పనులు ఏ మేరకు జరుగుతున్నాయని డిఈ చొక్లా నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కైగల్ ప్రాజెక్టు, గంగన్న శిరస్సు ప్రాజెక్టు ఏస్టేజ్‌లో ఉంది ఏవైనా ఇబ్బందులు ఉంటే తనకు తెలియజేస్తే ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారం కొరకు చొరవ చూపుతామన్నారు.

అదేవిధంగా ఈ మధ్య పలమనేరులో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక సందర్భంగా అందిన బైరెడ్డిపల్లిలో 31 చెక్ డ్యామ్ పనులకు గాను పంపిన ఎస్టిమేషన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.మరోవైపు గంగవరం మండలం అటుకురాళ్ల పల్లిలో చెరువు కట్ట మరమ్మతులు చేయాలని అధికారులు తెలియజేయగా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఇప్పటిదాకా నిర్దేశించుకున్న పనులన్నీ త్వరగా పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో ఏఈ లక్ష్మినారాయణతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ప్రతాపరెడ్డి, రమేష్ తదితరులున్నారు.

## టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో యోగ నిర్వహణ

### సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్ : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



**నంద్యాల, పెన్ పవర్ జూన్ 14 :** యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో మెగా యోగ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగు లందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించా లన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్ర మానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు లబ్ది : జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, పెన్ పవర్ జూన్ 14 :** ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు లబ్ది చేకూర్చే కార్యక్రమాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శనివారం ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ బెనిఫిట్ శాచురేషన్ క్యాంపుల నిర్వహణ పై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 500 లేదా అంతకంటే ఎక్కువ జనాభా కలిగిన, కనీసం 50% గిరిజన నివాసితులు కలిగిన గ్రామాలలో ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకాన్ని అమలు చేయడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15 వ తేదీ నుండి 30 వ తేదీ వరకు ధర్తీ ఆబా జన్ జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా గిరిజనులకు బెనిఫిట్ శాచురేషన్ క్యాంపులను నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో 07 గ్రామాలను ఈ పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. మంత్రాలయం మండలం లోని పరమాన్ దొడ్డి, నెరణికి, హొళగుంద మండలం లోని హొళగుంద, కోగిలతోట, మద్దికెర మండలం లోని పెరవలి, మద్దికెర (తూర్పు), హంపా గ్రామాల్లో ఈ పథకం అమలు జరుగుతోందని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ గ్రామాల్లో గిరిజనులకు పక్కా గృహాలు, రోడ్లు, జల జీవన మిషన్ ద్వారా నీటి సరఫరా, ఆధార్ కార్డ్ లు, రేషన్ కార్డులు, ఆయుష్మాన్ కార్డులు,కాస్ట్ సర్టిఫికెట్లు, పెన్షన్లు, గ్యాస్ కనెక్షన్లు, కిసాన్ క్రెడిట్ కార్డ్స్, ముద్ర లోన్స్, పీఎం విశ్వకర్మ తదితర అన్ని ప్రయోజనాలు అందేలా చూడా లని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. 17 శాఖల ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమాలు అన్నీ పూర్తి స్థాయిలో అమలు కావాలని, అందుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. టెలి కాన్ఫరెన్స్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తులసిదేవి, సంబంధిత మండలాల ఎంపీడీవోలు లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఐఆర్సిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవ వేడుకలు







**అనంతపురం, పెన్ పవర్ జూన్ 14 :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS) అనంతపురం, వరల్డ్ బ్లడ్ డోనర్స్ డేను ఘనంగా జరుపుకుంది. వివిధ సేవా సంస్థలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల సేవలను గుర్తించి, సన్మానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తరపున రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గుత్తా కేశవ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమం మొదట M/s పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ CSR సహాయంతో కొనుగోలు చేసిన ప్లేట్‌లెట్ అజిటేటర్, ఇంక్యుబేటర్‌లను ఆవిష్కరించారు. M/s మోబిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించిన పరికరాలు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక అవార్డులను అమిలినేని సురేంద్ర బాబు (కళ్యాణదుర్గం ఎమ్మెల్యే, సంవత్సరంలో 3,000 యూనిట్ల రక్తదానం), CGST విభాగం (350 యూనిట్లు), SRIT & ప్రభుత్వ కళాశాల (జూనియర్ & యూత్ రెడ్ క్రాస్‌లో 100% నమోదు), విష్ణు ప్రియ (NSS ప్రోగ్రాం ఆఫీసర్, ప్రభుత్వ కళాశాల), సీనియర్ IRCS సభ్యుడు అలంబన జనార్ధన్‌లకు అందజేశారు. అనంతరం వివిధ స్వాత్యంత సంస్థలు, రక్త దాన సంఘాలు, సంస్థలు, కంపెనీలు, తదితర 81 రక్తదాన శిబిర నిర్వాహకులకు కృతజ్ఞతగా మెమెంటోలు బహుకరించారు. IRCS ఛైర్పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ, IRCS అనంతపురం రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో ఉందని, అందరి సహకారంతో మొదటి స్థానం సాధిస్తామని చెప్పారు. పవర్‌గ్రిడ్ AGM వెంకన్న, CSR ద్వారా ప్రజలకు మరింత సహాయం చేస్తామని తెలిపారు. ఆర్డీఓ కేశవ నాయుడు, తాను విద్యార్థి దస నుండి సేవా కార్యక్రమాలు, రక్తదానంలో పాల్గొంటున్నానని, ఏటా రెండుసార్లు రక్తం దానం చేస్తానని చెప్పారు. రక్తదానానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. అసిస్టెంట్ కమిషనర్ సుందర రాజు, ఈ ఏడాది కూడా రక్తదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ G. లక్ష్మణ ప్రసాద, రక్త గ్రూపులు, రక్త సంబంధిత వ్యాధుల గురించి వివరించి, త్వరలో IRCS తలసేమియా ట్రాన్స్‌ఫ్యూజన్ సౌకర్యం ప్రారంభిస్తుందని తెలిపారు. కార్యక్రమములో వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కావలి రెడ్ క్రాస్‌కు అవార్డుల పంట




**కావలి పెన్ పవర్ - జూన్ 14 :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని రెడ్ క్రాస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, గుంటూరులోని భారతీయ విద్యా భవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తసేకరణలో ప్రతిభ చూపిన పలు రెడ్ క్రాస్ శాఖలకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమాత్యులు సత్యకుమార్ యాదవ్ పురస్కారాలు అందజేశారు. 2023-24, 2024-25 సంవత్సరాలకు గాను కావలి రెడ్ క్రాస్ రక్త కేంద్రం ద్వారా నిర్వహించిన శిబిరాలకు 5 అవార్డులు లభించాయి. 2023-24 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధిక సంఖ్యలో రక్తదాతలను సమీకరించి రాష్ట్ర స్థాయిలో ప్రధమస్థానం పొందిన సేవియర్స్ వాలంటరీ ఆర్గనైజేషన్ ( టీం సేవియర్స్ ) అధ్యక్షుడు నల్లిపోగు ప్రణీత్ రాష్ట్ర మంత్రి నుండి పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో ఒక్కరోజులో అత్యధికముగా రక్తదాతల సమీకరణలో ద్వితీయ స్థానం సాధించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ( ఐ యం ఏ ) తరపున డాక్టర్ టి రమ్య పురస్కారం అందుకున్నారు. 2024-25 సంవత్సరంలో విద్యాసంస్థలలో అత్యధిక సంఖ్యతో శిబిరం నిర్వహించి ప్రధమస్థానం సాధించిన విశ్వోదయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరపున ఆ సంస్థ పరిపాలనాధికారి కె రామకృష్ణ పురస్కారం అందుకున్నారు. 2023-24, 2024-25 సంవత్సరాల రక్తసేకరణలో కావలి రెడ్ క్రాస్ రక్తకేంద్రం నాన్ మునిసిపల్ కార్పొరేషన్ ప్రాంతాలలో ప్రధమ స్థానం సాధించగా కావలి రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావులు రాష్ట్ర మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. కావలి వంటి చిన్న పట్టణంలో రక్తదాన ఉద్యమంలో కీలక పాత్ర వహిస్తున్న కావలి రెడ్ క్రాస్ ను పలువురు వక్తలు అభినందించారు. రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ వై డి రామారావు, ప్రధాన కార్యదర్శి ఏ కె పరిడా, కోశాధికారి పి రామచంద్రరాజు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, జిల్లా పాలకమండలి సభ్యులు కలికి శ్రీహరి రెడ్డి పాల్గొన్నారు.

## సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు ఎంవీఆర్ డిగ్రీకళాశాల విద్యార్థుల ఎంపిక




**పలమనేరు జూన్ 14,(పెన్ పవర్) :** గంగవరం మండల కేంద్రంలోని ఎంవీఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులు 15మంది సాఫ్ట్ వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారని కరెస్పాన్డెంట్ ఎంవీఆర్ రెడ్డి మరియు ప్రిన్సిపాల్ లక్ష్మీసుధ తెలిపారు. శనివారం జరిగిన ప్రాంగణ ఎంపికలో బెంగళూరుకు చెందిన టాలెంటైజ్ కంపెనీకి 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కంపెనీ హెచ్ఆర్ ఉదయ్ కుమార్ రెడ్డి వివరించారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు రూ. 2.4లక్షల నుండి 3.6 లక్షల వరకు వార్షిక వేతనం అందనుందన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల కరెస్పాండెంట్, ప్రిన్సిపాల్ అలాగే అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## తిరుమలలో ఘనంగా ప్రపంచ రక్తదాతల దినోత్సవం




**తిరుమల పెన్ పవర్ జూన్ 14 :** ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం తిరుమలలోని అశ్విని ఆసుపత్రిలో భక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మొత్తం 34 మంది భక్తులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్విని ఆసుపత్రి సివిల్ సర్జన్ డాక్టర్ కుసుమ కుమారి, డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ సుబ్బారెడ్డి, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శోభారాణి, హెడ్ నర్స్ సావిత్రి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లికి వందనం హర్షణీయం....

### డా. నర్రెడ్డి తులసిరెడ్డి ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి



**కడప పెన్ పవర్ జూన్ 14 :** తల్లికి వందనం హామీ అమలు హర్షణీయం. కానీ షరతులు, నిబంధనల వల్ల దాదాపు తొమ్మిది లక్షల మంది విద్యార్థులు ఈ పథకా నికి అర్హత కోల్పోవడం దుర దృష్టకరం.

**కాంగ్రెస్ డిమాండ్లు**

1.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థికి షరతులతో నిమిత్తం లేకుండా అమలు చేయాలి.

2.స్కీమ్ వర్కర్లు,కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల,పారిశుధ్య కార్మికుల పిల్లలకు షరతులు లేకుండా అమలు చేయాలి.

3.ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ పొందే కుటుంబాల లోని విద్యార్థులకు వర్తించక పోవడం సమంజసం కాదు.ఫీజ్ రీ ఇంబర్సమెంట్ ఉన్నత విద్యకు సంబంధించి నది.తల్లికి వందనం పాఠశాల,ఇంటర్ విద్యకు సంబంధించి నది.ఈ రెండింటికీ ముడి పెట్టడం బోడిగుండుకూ,మోకాలికీ ముడి పెట్టడమే అవుతుంది. అందులోనూ ఫీజ్ రీ ఎంబర్స్ మెంట్ ఇవ్వనే లేదు.

4.మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా రు 15,000 లు ఇవ్వాలి.రు 2000 లు కోత పెట్టడం కరెక్టు కాదు.

5.2024- 25 విద్యా సంవత్సరం బకాయిలు కూడా చెల్లించాలి.

## శ్రీకాళహస్తిలో రహదారులకు మరమ్మతులు



**శ్రీకాళహస్తి:పెన్ పవర్ ప్రతినిదీ, జూన్ 14 :** శ్రీకాళహస్తి ఆలయ వీధిలోని దేవస్థానం నాలుగో గేటు వద్ద శనివారం రహదారి మరమ్మతులు చేపట్టారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తుండటం తో భక్తుల రద్దీ దృష్ట్యా రోడ్డు వెడల్పు పనులు చేపట్టారు. దీంతో వ్యాపారం నిర్వహించుకుంటున్న వ్యాపారులు అసహనం వ్యక్తం చేశారు. భక్తుల రద్దీ రోజుల్లో నిర్మాణ పనులు చేపట్టడంపై తాము వ్యాపారాలు కోల్పోతున్నామని అసహనం వ్యక్తం చేశారు.

## ఐడీజేఎన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ధనశేఖర్



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 14 :** ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్వర్క్ తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శిగా శ్రీకాళహస్తి సీనియర్ పాత్రికేయులు ధన శేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో శుక్రవారం ఇంటర్నేషనల్ దళిత్ జర్నలిస్ట్ నెట్వర్క్ తిరుపతి జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐడీజేఎన్ రాష్ట్ర అధ్యక్షులు నానాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సురేంద్ర హాజరయ్యారు. జిల్లా అధ్యక్షులుగా సూళ్లూరు పేటకు చెందిన కిరణ్, ప్రధాన కార్యదర్శిగా ధనశేఖర్, గౌరవాధ్యక్షులుగా వేణు, ఉపాధ్య క్షులుగా టీసీ బత్తెయ్య, సంయుక్త కార్యదర్శులుగా భాస్కర్, బాబు, సభ్యులుగా మన్నేపల్లి ఈశ్వర్, బాలచంద్ర, రఘు, మునిచంద్ర, గౌరవ సలహాదారులుగా సుబ్బారావు, వాటంబేటి రవి ఎన్నికయ్యారు. దళిత జర్నలిస్టుల సమస్యలపై ఐక్యంగా పోరాడుతామని నూతన జిల్లా కమిటీ తెలిపింది.

## కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంది





**(3వ పేజీ తరువాయి)** ప్రతినిధులను ప్రత్యేకంగా అందరిని అభినంది స్తున్నారని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలు కోరుకునేది ఏమంటే త్రాగడానికి స్వచ్ఛమైన నీరు, రోజువారిగా వచ్చే చెత్తను సాలిడ్ వేస్ట్ ను తొలగించడం, టాయిలెట్స్ నుంచి వచ్చే సీవరేజ్ వాటర్ ను క్లియర్ చేయడం, వర్షాలు వస్తే నీటిని బయటకు పోయేలా చేయడం, చక్కటి రోడ్లు, డ్రైయిన్లు కావాలని ప్రతి పౌరుడు కోరుకుంటారని అన్నారు. పార్కులు, సెంటర్ డివైడర్లు, మంచి స్కూళ్లు, హాస్టళ్లు కావాలని ప్రజలు కోరుకుంటారన్నారు. సూపర్ సిక్స్ లో చెప్పిన హామీలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేస్తూ ఉన్నామని, లోటు బడ్జెట్ తో ఉన్నా కూడా అనేక హామీలను అమలు చేశామని, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్లు పెద్ద ఎత్తున పెంచి లబ్ధిదారులకు అందిస్తున్నామని, నిన్న ఒక్కరోజే పదివేల కోట్ల రూపాయలను తల్లికి వందనం కార్యక్రమం కింద ఇంట్లో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరినీ చదివించడానికి ఒక్కొకరికి 15 వేల రూపాయల వంతున నిధులు జమ చేయడం జరిగిందని అన్నారు. ఆర్థికంగా రాష్ట్రం ఎంత కష్టంలో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పేద మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత సిలిండర్లు అందించే కార్యక్రమం అమలు చేస్తున్నామని అన్నారు. ఈ నెలలోనే మాట ఇచ్చిన ప్రకారం రైతులకు 20 వేల రూపాయలను అందించే కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూ.6000 ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ 14000 రూపాయలు మూడు దఫాలుగా ఇచ్చే నేపథ్యంలో మొదటి దశ డబ్బును ఈ నెలలో ఇస్తున్నాం అని తెలిపారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించడం జరుగుతుందని అని తెలిపారు. అన్నా క్యాంటీన్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పట్టణాలలోని రెండు లక్షల 25 వేల మంది పేదల ఆకలి తీరుస్తున్నమని తెలిపారు. నాణ్యమైన భోజనం అయిదు రూపాయలకే రుచికరంగా అందిస్తున్నామని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన గొప్ప కార్యక్రమం ఇది అని అన్నారు. రానున్న కాలంలో ఈ రాష్ట్రంలోని 240 అన్నా క్యాంటీన్లే కాకుండా మరిన్ని 70 అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం అమలుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. మనిషికి స్వచ్ఛమైన నీరు అందించాలని, పలు రకాల జబ్బులు కలుషితమైన నీరు నుంచి వస్తాయని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని కొళాయి ద్వారా అందించే అభివృద్ధి స్కీం ఏషియన్ ఇన్వెస్టెమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రోగ్రాం 5350 కోట్ల కార్యక్రమం 2019 సంవత్సరం 70 శాతం కేంద్రం, 30% రాష్ట్రం వాటా ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలన కేంద్ర నిధులు నిలిచిపోయాయని, ప్రస్తుత ముఖ్యమంత్రి ద్వారా మళ్ళీ నిధుల విడుదలకు కేంద్రంతో మాట్లాడారని తెలిపారు. అలాగే స్వచ్చాంధ్రపై కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం ద్వారా కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మున్సిపల్ శాఖ ద్వారా ప్రజలకు అందాల్సిన కనీస సౌకర్యాల ఏర్పాటుకు అన్ని చర్యలు చేపడతామని తెలిపారు. రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తూ, డబుల్ ఇంజన్ సర్కార్ పనితీరుతో అన్ని కార్యక్రమాలు అమలు అవుతున్నాయని, తిరుపతి జిల్లాలోని రామాపురం డంపింగ్ యార్డ్ ను పరిశీలించుటకు మునిసిపల్ శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ స్వయంగా పరిశీలించుటకు వచ్చారని మొన్ననే ఢిల్లీలో వేస్ట్ మేనేజ్మెంట్ పై పరిశీలించి అధికారులతో మాట్లాడి మన రాష్ట్రంలో వేస్ట్ మేనేజ్మెంట్ ప్రక్రియ మరింత మెరుగ్గా చేపట్టేందుకు అవకాశాలపై పరిశీలిస్తున్నారని తెలిపారు. రామాపురం డంపింగ్ యార్డ్ నందు వేస్ట్ టు ఎనర్జీ తయారీ చెత్త నుండి సంపద సృష్టి జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య తదితర అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## యోగాంధ్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**(3వ పేజీ తరువాయి)** యోగాన్ని నిర్వహిస్తున్నాం చంద్రగిరి కోట చేసాము అదేవిధంగా అతి త్వరలోనే శ్రీకాళహస్తి టెంపుల్, పులికాట్ సరస్సు, శ్రీహరి కోట దగ్గర కూడా చేయబోతున్నాం అదేవిధంగా ఈ వారంలోనే మనము సెలబ్రిటీస్ అందరితో కూడా తిరుపతి పట్టణంలో కూడా 5000 మందితో మనము యోగాన్ని ఆచరించడం జరుగుతుందని తెలిపారు. యోగాంధ్ర లో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి




**(3వ పేజీ తరువాయి)** కొరత ఉందని కలెక్టర్ పేర్కొన్నారు.. రాష్ట్రంలో 6.5 లక్షల మందికి రక్తం అవసరం ఉంటే కేవలం 4 లక్షలు మాత్రమే డొనేట్ అవుతుందన్నారు. కర్నూలు జిల్లాలో 45 వేలు అవసరం ఉంటే 35 వేల మాత్రమే డొనేట్ అవుతుందన్నారు.. ఆ కొరత ఉండడంతో రక్తం అత్యవసరం ఉండే వారు రక్తం దొరకక మరణించే అవకాశం ఉంటుందన్నారు..రక్తదానం చేయడం ద్వారా మనిషి ప్రాణాలను కాపాడే అవకాశం ఉందని ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజల్లో రక్తదానం మీద అవగాహన కల్పించి రక్తదానం చేసే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా పలువురు రక్తదానం చేశారు.. వారికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి కలెక్టర్ జిల్లా సర్టిఫికెట్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా కేజీ గోవిందరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ కర్నూల్ డిస్ట్రిక్ట్ బ్రాంచ్ ట్రెజరర్ రఘునాథ్ రెడ్డి,మాజీ చైర్మన్ శ్రీనివాసులు,కమిటీ మెంబర్లు, అరుణ, మధుసూదన, ప్రభాకర్ రెడ్డి,నరసింహ,భీమా శంకర్ రెడ్డి, ఎం.జె.బాబు రాజు, కె.వి.సుబ్బారెడ్డి, మీనాక్షి,సెక్రటరీ వెంకట కృష్ణుడు,మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటించాలి : ఎమ్మెల్యే, కలెక్టర్



**అనంతపురం పెన్ పవర్ జూన్ 14 :** అనంతపురం నగరంలో దివ్యాంగులతో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. యోగాంధ్రలో భాగంగా అనంతపురం నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులచేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలన్నది యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందామన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు.

దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన విశాఖ పట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. జిల్లా కేంద్రంలోని ఆర్డీటీ స్టేడియంలో దాదాపు 5,000 మందికిపైగా పాల్గొని అదే రోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ యోగా అనేది సంస్కృతిలో భాగంగా మనందరికీ లభించిన వరమన్నారు. ఖచ్చితంగా ప్రతి ఒక్కరు వారి జీవితంలో యోగాసనాలు వేసే అలవాటుని ఏర్పాటు చేసుకోవాలని, యోగా



వల్ల మన శరీరానికి ఆరోగ్యం, మనసుకు ప్రశాంతత, ఉత్తేజం, ఉల్లాసం లభిస్తాయన్నారు. యోగా గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయాలని, మనం కూడా నిత్యం ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగులను, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను, యోగా మాస్టర్ ట్రైనర్లను ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పీ చైర్ పర్సన్, తదితరులు శాలువా కప్పి మెమెంటోలను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డా.లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, ఆంజనేయులు, ఇంతియాజ్, రాజశేఖర్ రెడ్డి, చలపతి, దివాకర్, చెన్నకేశవులు, రవికుమార్, గురురాజారావు, తహసీల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది, దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన హాస్పిటల్ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ








**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 14 :** శనివారం ఆమె పెళ్లకూరు పిహెచ్‌సి ప్రాంగణంలో నిర్మించిన 50 లక్షల అదనపు భవన నిర్మాణాన్ని ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సులూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, జిల్లా వైద్య అధికారి బాలకృష్ణ నాయక్, అడిషనల్ డిఎంహెచ్వో శ్రీనివాసులు రెడ్డి, ఎన్ హెచ్ ఎం పిఓ శ్రీనివాసులు, హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు క్షేత్రస్థాయి సిబ్బంది సకాలంలో వైద్య సేవలు అందించేలా చూడాలన్నారు. స్త్రీ గర్భం దాల్చినప్పటి నుండి ప్రసవం వరకు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఉండాలన్నారు. అదేవిధంగా పిల్లలకుప్రాణాంతకర వ్యాధులు రాకుండా సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు అందిస్తూ,రాకుండా స్త్రీ గర్భకోశ వ్యాధులు రాకుండా పలు రకాల క్యాన్సర్లు బారిన పడకుండా ఉండేందుకు ప్రాథమిక దశలోనే వ్యాధిని నిర్ధారణ చేసి సకాలంలో వైద్యం అందించాలన్నారు. ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు వారికి నిర్దేశించిన క్షేత్ర సాయి పరిధిలోని ప్రజలకు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరోగ్య సేవలన్నీ చేరువ చేయడానికి కృషి చేయాలని వెల్లడించారు. విలేజ్ హెల్త్ క్లినిక్ లకు రోగులను పంపించి వైద్యం పొందేందుకు ఆశాలు చైతన్యం తేవాలని చెప్పారు. అదేవిధంగా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పాలనలో విద్య, వైద్యానికి అధిక నిధులు వెచ్చించి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పన ఉచితంగా పలు రకాల రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో ఎన్‌హెచ్ఎం నిధులనుండి 50 లక్షల రూపాయల నిధులతో పెళ్లకూరు, దొరవారిసత్రం పిహెచ్‌సిలకు అదనపు భవన నిర్మాణాలు రావడం అభివృద్ధికి నిదర్శనం అన్నారు. డిఎంహెచ్ఓ బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ వైద్యరంగంలో ప్రజా ఆరోగ్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు అందిస్తూ అభివృద్ధిలో ముందుకు పోతుందని తెలిపారు. నేడు ప్రారంభమైన బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణం ఆరోగ్య సిబ్బందికి ఎంతో ఉపయోగపడుతుందని అని అన్నారు. జిల్లాలో జాతీయ హెల్త్ మిషన్ నిధులనుండి 8 మంజూరు కాగా 5 ప్రారంభం అయ్యాయని మూడు భవనాలు సెప్టెంబర్ లోపు పూర్తి చేసి ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. గ్రామీణ స్థాయిలో విలేజ్ హెల్త్ క్లినిక్ లు మండల స్థాయిలో పీహెచ్సీలో మెరుగైన వైద్య సేవలో అందిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ద్వారకానాథ్ రెడ్డి, ఎంపీడీవో ప్రమీల రాణి, పి హెచ్ సి డాక్టర్ సుజాత, పీ జితేంద్ర, సి హెచ్ ఓ శివారెడ్డి, పిహెచ్ఎన్ విజయలక్ష్మి, ఫార్మసిస్ట్ శ్రావణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు సంచి కృష్ణయ్య, స్వర్ణముఖి ఆయకట్ట చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు ,బిజెపి నాయకులు ఎద్దల నరేందర్ రెడ్డి,టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడువేలూరు మురళి రెడ్డి, దేవా రెడ్డి నాగేందర్ రెడ్డి, కాపాడి రాజారెడ్డి, నియోజకవర్గ రైతు విభాగ ఉపాధ్యక్షుడు కె.వి నాయుడు,శేఖర్ నాయుడు, రాకేష్ రెడ్డి, ప్రసాద్ నాయుడు, బెన్ని, పునాబాక పోలయ్య, జనసేన నాయకుడు తాలా రెడ్డి శ్రీనివాసులు రెడ్డి,ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### జనసేనపార్టీ ఆధ్వర్యంలో
## విమాన ప్రమాద మృతులకు నివాళి




**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ప్రతినిధి,జూన్ 14 :** నిన్నటి రోజున అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి ఎన్ డి ఏ కూటమి నాయకులు స్థానిక పెళ్ళి మండపం వద్ద నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మాట్లాడుతూ అహ్మదాబాద్‌లో జరిగిన ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం వార్త యావత్ దేశాన్ని శోక సంద్రంలో ముంచింది అని,ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు జనసేనపార్టీ తరపున ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాం అని తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియచేశారు.అలాగే విమాన ప్రమాద కారణాలపై సమగ్ర విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.బాధిత కుటుంబాలకు తగిన నష్టపరిహారం మరియు సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి,తెలుగుదేశం నాయకులు మిన్నల్ రవి,జనసేనపార్టీ నాయకులు కుమార్,మహేష్,గరికపాటి చంద్ర, పగడాల ప్రతాప్, చంద్ర, చిరంజీవి, మణి, మహేష్, రాఘవ, సురేష్, మహిళా నాయకురాలు కవిత తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారం సమాచారం కోసం కాల్ సెంటర్
### - జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు , పెన్ పవర్ జూన్,14 :** జూన్ 16 వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో, డివిజన్ స్థాయిలో కూడ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్‌లో వారి అర్జీలు నమోదు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## ఏడుకొండలస్వామి ఏడు శనివారాల వ్రతములు
### - ధర్మకర్త చెన్నం శెట్టి జగదీష్ ప్రసాద్



**ధర్మవరం పెన్ పవర్ జూన్ 14 :** పట్టణంలోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 12వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు ప్రతి శనివారము ఏడుకొండల స్వామివారి పూజా కార్యక్రమాన్ని, ఏడు శనివారాల వ్రతములను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చర్మంశెట్టి జగదీష్ ప్రసాద్, అర్చకులు రాజేష్ ఆచార్యులు, జింకా రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహిస్తామని వ్రతము చేయు మహిళలు దేవాలయంలోని అర్చకులను సంప్రదిం చాలని తెలిపారు. పది సంవత్సరాల నుండి ఈ వ్రతములను నిర్వహిస్తున్నా మని తెలిపారు. పూజా సమయం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. ఇలాంటి వ్రతములు చేయడం వలన వివాహం కాని వారికి వివాహము, సంతానం లేని వారికి సంతానము, కుటుంబములోని కష్టాలు కూడా తొలుగుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440355720కు గాని 9985245013కు గాని సంప్రదించాలని తెలిపారు.

## ధర్మవరంలో 24న మెగా జాబ్ మేళా
### మంత్రి సత్య కుమార్ యాదవ్

**ధర్మవరం పెన్ పవర్ జూన్ 14 :** పట్టణంలోని శ్రీనివాస నగర్లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జూలై 12వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు ప్రతి శనివారం ఏడుకొండల స్వామివారి పూజా కార్యక్రమాన్ని, ఏడు శనివారాల వ్రతములను నిర్వహిస్తున్నట్లు ధర్మకర్త చర్మంశెట్టి జగదీష్ ప్రసాద్, అర్చకులు రాజేష్ ఆచార్యులు, జింకా రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శనివారం స్వామివారికి ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహిస్తామని వ్రతము చేయు మహిళలు దేవాలయంలోని అర్చకులను సంప్రదిం చాలని తెలిపారు. పది సంవత్సరాల నుండి ఈ వ్రతములను నిర్వహిస్తున్నా మని తెలిపారు. పూజా సమయం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని తెలిపారు. ఇలాంటి వ్రతములు చేయడం వలన వివాహం కాని వారికి వివాహము, సంతానం లేని వారికి సంతానము, కుటుంబములోని కష్టాలు కూడా తొలుగుతాయని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9440355720కు గాని 9985245013కు గాని సంప్రదించాలని తెలిపారు.

## అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు
### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



**అనంతపురం, పెన్ పవర్ జూన్ 14 :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా "తల్లికి వందనం" పథకాన్ని అమలు చేస్తోందని, ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. ప్రతి తల్లి/సంరక్షకునికి ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి పిల్లలు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు వారి విద్యాభ్యాసాన్ని నిరాటంకంగా కొనసాగించేందుకు ప్రోత్సహించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ నేపథ్యంలో "తల్లికి వందనం" పథకం అమలుకు సంబంధించిన సమగ్ర మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ఇందుకు అనుసంధానంగా, గ్రామ/వార్డు సచివాలయాల శాఖ ఒక పటిష్టమైన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను డాష్‌బోర్డ్‌లతో సహా పొందుపరచడం జరిగిందన్నారు. ఈ ఆన్లైన్ సేవల ద్వారా ఏవైనా అందిన అభ్యంతరాలను పారదర్శకంగా మరియు నిర్దేశిత సమయ పరిమితుల్లో పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుతున్నా అందరికీ ఈ పథకం వర్తింపచేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం కింద ఇప్పటివరకు అర్హులుగా నిర్ధారింపబడిన లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 13 వేల రూపాయలు చొప్పున మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో ఇప్పటికే తల్లులు/విద్యార్థులు ఖాతాలకు నిర్దేశిత మొత్తం జమ అవుతున్నవన్నారు. 1వ తరగతిలో చేరినటువంటి వారు మరియు గత సంవత్సరం 10వ తరగతి చదివిన వారికి వచ్చే వారంలో అర్హులుగా గుర్తింపబడినటువంటి వారికి ఇంకనూ లబ్ధి మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. "తల్లికి వందనం" పథకం కింద అనర్హులుగా ప్రకటింపబడినవారి అభ్యంతరాలు/ఫిర్యాదులను స్వీకరించడానికి సచివాలయంలో ప్రత్యేక సేవలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఏవైనా కారణముల చేత అనర్హులుగా ప్రకటింపబడినచో తగిన ఆధారాలతో సంబంధిత సచివాలయాలలోని డిజిటల్ అసిస్టెంట్/వాడు వెల్ఫేర్ మరియు డెవలప్మెంట్ సెక్రటరీని సంప్రదించి అభ్యర్థనను ఈనెల 20.6.2025 లోపు అందించాలన్నారు. అందినటువంటి ఫిర్యాదులను లేదా అభ్యర్థనలను సంబంధిత సచివాలయ సిబ్బంది క్షేత్రస్థాయిలో విచారణ చేసి వాటిని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఫిర్యాదుల ధృవీకరణ మరియు అనుబంధ అర్హత జాబితా తయారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులుగా నిర్ధారింపబడినటువంటి 1వ తరగతి మరియు జూనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల వివరాలను సంబంధిత సచివాలయంలో 30.6.2025న లబ్ధిదారులకు సమాచార నిమిత్తము సచివాలయం నోటీసు బోర్డ్ లో ఉంచుతారన్నారు. ఇందుకు సంబంధించి సంబంధిత క్షేత్ర స్థాయి సిబ్బందికి, సంక్షేమము మరియు విద్యా శాఖాధికారులకు, తెలియజేయడమేమనగా ఏర్పాటు చేసిన ఆన్లైన్ ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సచివాలయ సిబ్బందికి అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఎవరైనా ఈ పథకం కింద లబ్ధి మంజూరు విషయమై అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉంటే అవసరమయ్యే ధృవీకరణ పత్రములను వివరములతో నమోదు చేయాలన్నారు.

## మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని కలిసిన రాష్ట్ర వైఎస్సార్సీపి కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి





**పెళ్లకూరు, పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 14 :** పెళ్లకూరు మండలంలోని చిల్లకూరు గ్రామ 71వ జాతీయ రహదారిపై శనివారం వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ పొలం రెడ్డి శేఖర్ రెడ్డి, జడ్పిటిసి ప్రిస్కిల్లా, మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సాదర స్వాగతం పలికారు. ఆయన తిరుపతి నుండి నెల్లూరు జిల్లా కర్మాగారంలో ఉన్న మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిని కలిసేందుకు వెళుతున్న సమయంలో ఆయనను చిల్లకూరులో ఆపి మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించారు. కొద్ది నిమిషాలు పార్టీ పరిస్థితులపై ఇరువురు చర్చించుకున్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి నాయకులకు, కార్యకర్తలకు మనోధైర్యం కల్పిస్తూ ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొంటాం కానీ ఏం మాత్రం భయపడొద్దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు గ్రామ సర్పంచ్ హరి రెడ్డి, పిలిమేటి మురళి, వైఎస్ఆర్సిపి బీసీ మండల అధ్యక్షుడు యాళ్ల మోహన్, సాయి జితేంద్ర, వినోద్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల రవికి ఘన నివాళులు అర్పించిన కడప మేయర్ సురేష్ బాబు

**కడప పెన్ పవర్ జూన్ 14 :** నేషనల్ హైవే రోడ్డు ప్రమాదంలో వడ్డెర సంఘం అధ్యక్షులు చలమారెడ్డి పల్లె సుబ్బరాయుడు గారి కుమారుడు రవి మరణించిన విషయం తెలుసుకొని హుటాహుటిన కడప మేయర్ సురేష్ బాబు గారు, కడప రిమ్స్ మార్చురీలో వారి మృతదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రమాదం ఎలా జరిగిందో అక్కడున్న బంధువులను, స్నేహితులను అడిగి తెలుసుకున్నారు.

## శ్రీకాళహస్తి వ్యవసాయాధికారిణిగా జీఆర్ మమతరెడ్డి



**శ్రీకాళహస్తి: పెన్ పవర్ ప్రతినిధి, జూన్ 14 :** శ్రీకాళహస్తి మండల వ్యవసాయాధికారిగా జీఆర్ మమతారెడ్డి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. సాధారణ బదిలీల్లో భాగంగా అన్నమయ్య జిల్లా కనిగిరి నుంచి శ్రీకాళహస్తికి బదిలీపై వచ్చారు. ఆమెకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో రైతులకు అందించాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వ్యవసాయంలో సూచనలు, సలహాలు అందిస్తామన్నారు. విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించి రైతులకు సహకరిస్తామన్నారు.

## రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు బృందానికి అవార్డు ప్రధానం







**ధర్మవరం పెన్ పవర్ జూన్ 14 :** ధర్మవరం కి చెందిన రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ రక్త దాతలు దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్య అతిథులు అనంతపురం ఆర్డిఓ గుట్ట కేశవ నాయుడు, ఏజీఎం పవర్ గ్రాండె వెంకన్న,అసిస్టెంట్ కమిషనర్ సెంట్రల్ జీఎస్టి డిపార్ట్మెంట్ సునంద రాజు, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్పర్సన్, కాపు భారతి, ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం పాల్గొని పలు సేవలు కొనియాడారు భవిష్యత్తులో రక్త కొరత సమాజానికి మీ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో రక్త బంధం ట్రస్ట్ సభ్యులు కేత లోకేష్, చంద్రశేఖర్, సనప కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు మరియు రక్తదాతలు సేవకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## జులై 14 నుంచి బీఈడీ,ఎంఈడీ సెమిస్టర్ పరీక్షలు

**కడప పెన్ పవర్ జూన్ 14 :** యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని బీఈడీ,ఎంఈడీ కళాశాలల విద్యార్థుల సెమిస్టర్ పరీక్షలు జులై 14వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు వైవియు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కేవీస్వీ కృష్ణారావు తెలిపారు. బీఈడీ 2వ సెమిస్టర్, 4వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ విద్యార్థులకు అలానే ఎంఈడి రెండు, నాలుగు సెమిస్టర్ల సప్లిమెంటరీ, రెగ్యులర్ విద్యార్థులకు పరీక్షలు ఉంటాయన్నారు. ఈనెల 16వ తేదీ నుంచి జరగాల్సిన బీఈడీ,ఎంఈడీ పరీక్షలను డీఎస్సీ( ఉపాధ్యాయ ఉద్యోగ నియామకపు పరీక్ష) రాసే విద్యార్థుల అభ్యర్థన దృష్ట్యా, విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జులై 14. వాయిదా వేశామన్నారు. రీషెడ్యూల్ అయిన తేదీల టైం టేబుల్ విద్యార్థులు చదువు తున్న కళాశాల నుంచి పొందాలని సూచించారు.

# యోగా ద్వారా మానసిక ఒత్తిడిని దూరం చేసుకోండి

### నంద్యాల ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్






**నంద్యాల, పెన్ పవర్ జూన్ 14 :** ప్రతి రోజు యోగాసనాలు ఆచరించి మానసిక ఒత్తిడికి దూరం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్నారు. ఈనెల 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో మాస్ డెమో యోగా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, డిఎంహెచ్ఓ డా.వెంకటరమణ, ఆయుష్ శాఖ సీనియర్ మెడికల్ అధికారి డా.యశోధర వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ప్రతిరోజు యోగాను ఆచరించి శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో నెల రోజుల పాటు యోగాంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోంద న్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని... అదే సమయంలో జిల్లా అంతటా గుర్తించిన ప్రదేశాలలో యోగా కార్యక్రమాల నిర్వహణకు మాస్ డెమో కార్యక్రమాన్ని చేపట్టామని కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి యోగ గురువుల ద్వారా అన్ని మండల కేంద్రాలలో శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మాట్లాడుతూ యోగాను ప్రతి ఒక్కరు ఆచరించి జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అనంతరం ఆనంద్ గురూజీ బృందం కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగసనాలు వేయించారు.

## రవి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య





**కడప పెన్ పవర్ జూన్ 14 :** రోడ్డు ప్రమాదంలో వడ్డెర సంఘం అధ్యక్షులు చలమారెడ్డి పల్లె సుబ్బరాయుడు కుమారుడు రవి మరణించిన విషయం తెలుసుకొని ఈ రోజు కడప రిమ్స్ హాస్పిటల్ మార్చరిలో వారి మృతదేహం వద్ద నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ డిప్యూటీ సీఎం ఎస్.బి.అంజాద్ భాషా. అంజాద్ భాషాతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు దాసరి శివప్రసాద్, కార్పొరేటర్ మహమ్మద్ షఫీ, మాజీ కార్పొరేటర్ బాలకొండయ్య, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయక్, తదితరులు ఉన్నారు.

## ధర్మవరంలో హిందూ స్మశాన వాటిక : మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ





**ధర్మవరం పెన్ పవర్ జూన్ 14 :** ధర్మవరం పట్టణంలోని హిందూ స్మశాన వాటికల కొరత వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. పట్టణంలో స్మశాన వాటిక స్థలాల యొక్క తీవ్ర లోపం కారణంగా శవసంస్కార కార్యక్రమాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ఆయన దృష్టి సారించారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని మంత్రి గారు ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్ర కుమార్తో గుర్తించారు. ఈ సందర్భంలో, మంత్రి ఆదేశాల మేరకు ఫోనిక్స్ కంపెనీ ప్రతినిధి రుద్ర కుమార్తో కలిసి మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ ధర్మవరం పట్టణంలోని డంప్యార్డ్ ప్రాంతాన్ని సందర్శించారు. ప్రత్యక్షంగా స్థలాన్ని పరిశీలించిన అధికారులు, డంప్యార్డ్ ప్రాంతం స్మశాన వాటిక ఏర్పాటుకు అత్యంత అనువైనదిగా ఉందని గుర్తించారు. శాంతమైన వాతావరణంతో ఉండటమే కాక, దహన సంస్కారాల నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయగలిగే సామర్థ్యం ఉన్న ప్రాంతమని నిపుణుల అభిప్రాయమని వారు వెల్లడించారు. ఇప్పటికే ఉన్న పాత స్మశాన వాటికను కూడా పరిశీలించి, అక్కడ మరమ్మతులు, అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టాలని నిర్ణయించారు. హిందూ సమాజానికి మరింత గౌరవంగా, సౌక ర్యంగా శవ సంస్కారాలు నిర్వహించుకునేలా వీరు చర్యలు తీసుకుం టున్నారు. ఈ ప్రయత్నం ద్వారా ధర్మవరం పట్టణ ప్రజలకు ఎంతో కాలంగా ఎదురవుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కనుంది. మంత్రి చొరవకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఈ. వీరేష్, జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్, ధర్మవరం పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబ్లేష్, జిల్లా మైనార్టీ నాయకులు నబి రసూల్, బిజెపి నాయకులు బిల్లే శ్రీనివాసులు, డోలా రాజారెడ్డి, వీరనారప్ప, జూటూరు వెంకటేష్, పోతుకుంట రాజు, చంద్రమౌళి, నారప్ప, పవన్ కుమార్ రెడ్డి, చంద్ర మహేష్, బోయ నర్సింహులు, వడ్డే శీన పాల్గొన్నారు.

## జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉద్యోగాలు ఇప్పిస్తాం

**(3వ పేజీ తరువాయి)** నేను తీసుకుంటున్నానని, కావున విద్యార్థులు మీరు చదివిన, చదువుతున్న డిగ్రీలతో పాటు అదనంగా ఉద్యోగం సాధించటానికి అవసరమైన విజ్ఞానాన్ని సమపార్జించు కోవాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సంక్షేమం కొరకు చాలా కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. ఈ కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా విద్యార్థులకు మేలు చేసే కార్యక్రమాలు నిర్ణయాలు తీసుకుంటూ ఉండదని తెలిపారు. స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కళాశాలలో వాకింగ్ ట్రాక్ నిర్మించే చర్యలు తీసుకుంటామని మంత్రి తెలియజేశారు. కర్నూలు పాతబస్తీలో రోడ్లు ఇరుకుగా ఉన్నాయని కావున స్థానిక ప్రజలు రోడ్లు వెడల్పు చేయటానికి సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ రూసా నిధులతో అదనపు తరగతుల నిర్మాణాలకు ప్రారంభోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కర్నూలు పర్యటనకు వచ్చినప్పుడు డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ స్థలాలను చూపించి వాటి నిర్మాణాలను త్వరగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని కోరామని తెలియజేశారు. ఉస్మానియా కాలేజీ తో నాకు చాలా అనుబంధం ఉన్నదని ఎంపీ తెలుపుతూ తాను 1994- 96 సంవత్సరాల లో ఎంఎస్సీ, బీఈడీ పరీక్షలు ఈ కళాశాలలోనే రాయడం జరిగిందని తెలియజేశారు .ఈ కళాశాల విద్యార్థి ఆయన మంత్రి భరత్ ఈ కళాశాల లో అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. కర్నూలు మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు మాట్లాడుతూ స్థానిక ప్రజల కోరిక మేరకు ఉస్మానియా కాలేజీ లో వాకింగ్ ట్రాక్ కు చర్యలు తీసుకుంటామని అలాగే ట్రాఫిక్ అంతరాయం లేకుండా రోడ్ల వెడల్పు చేసే కార్యక్రమాలు చేపడతామని అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్లు మాట్లాడుతూ... 1992 బ్యాచ్ ఉస్మానియా కాలేజీ విద్యార్థి అయిన టిజి .భరత్ మంత్రిగా కళాశాలకు రావడం అదనపు భవనాలను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి టి జీ .భరత్ మరియు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు , మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, కాలేజీ ప్రిన్సిపల్ ఎస్ ఎస్ ముజామిల్, సెక్రటరీ మరియు కరస్పాండెంట్ ఆజ్రా జావేద్, రూస ఇంచార్జ్ డాక్టర్ ఎస్. గజని,కార్పొరేటర్ పరమేష్, కళాశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.


## మెప్మా ఆధ్వర్యంలో మహిళలకు బైక్‌లు అందజేత





**(3వ పేజీ తరువాయి)** చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ 15 వేల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్ కు అర్బన్ నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా రాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు ఈ ర్యాపిడీ-ఈ బైక్‌లు అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులకు సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బ్యాంక్ నుండి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు ఉంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఇందులోఎలక్ట్రిక్ ద్విచక్ర చక్రాల వాహనల వలన నామమాత్రపు నిర్వహణ ఛార్జీలు, ఇంధన ఖర్చు ఉండదని.. అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనిని స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అనంతపురం నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డిఆర్డిఏ పిడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఈ ప్రపంచంలో ఎవరు నిజంగా సంతోషంగా ఉన్నారు?

### సేకరణ .పెన్ పవర్ కృష్ణారెడ్డి సమ్మిరెడ్డి










**కడప పెన్ పవర్ జూన్ 14 :** అసలైన ఆనందం యొక్క రహస్యం

ఒకానొకప్పుడు ఒక యువకుడు ఉండేవాడు, అతను అసాధారణంగా చురుకైన మనస్సు కలిగినవాడు. ఏదైనా చాలా త్వరగా, సులభంగా నేర్చుకునే ప్రత్యేకమైన ప్రతిభను కలిగినవాడు. చాలామందికి ఏదైనా నేర్చుకోవడానికి కొన్ని నెలలు లేదా సంవత్సరాలు పడుతుంది, అయితే అదే విషయాన్ని అతను కొద్ది రోజుల్లోనే నేర్చుకోగలడు. అతని కీర్తి చాలా దూరం వ్యాపించి, అంతటి తెలివితేటలు కలిగినవారు ఎవరూ లేరని అందరూ చెప్పుకోవడం మొదలుపెట్టారు. కానీ లోలోపల అసంతృప్తిగా, కొంత కలవరానికి గురవుతున్నాడని అతనికిమటుకే తెలుసు. ప్రతి వ్యక్తికీ, బయటవారికి ఎలా కనిపించినా, తన అంతర్గత స్థితి గురించి, లోపల నుండి తాను ఎలా ఉన్నాడో తెలుస్తుంది. అలాగే ఇతను కూడా అంతర్గతంగా చాలా ఇబ్బందిపడుతున్నాడు, కానీ తన అహంకారంతో, గర్వంతో తన ఇబ్బందులను కప్పిపుచ్చాలనుకున్నాడు. చాలా మంది చేసేది ఇదే. తన కీర్తిని మరింతగా పెంచుకోవడానికి రకరకాల కొత్త విషయాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూనే ఉన్నాడు. చిత్రలేఖనం, శిల్పాలు చేయడం, పాటలు పాడడం, చక్రాలు చేయడం కూడా అతను నేర్చుకున్నాడు. ఇప్పటి వరకు జీవితంలో తాను చూసిన పనులన్నీ, చేయడం నేర్చుకున్నాడు. అతను తన తెలివితేటలు చూసుకుని చాలా గర్వపడుతూఉంటాడుబీ ఎందుకంటే ఒక సాధారణ వ్యక్తి ఒకటి, రెండు లేదా మహాఅయితే మూడు పనులు చేయగలుగుతాడు. కానీ ఇక్కడ ఉన్న ఈ ప్రత్యేకమైన వ్యక్తి ప్రతిదీ చేయగలగడమే కాకుండా అన్నీ చాలా బాగా చేయగలడు కూడా.

ఒక రోజు అతను, గౌతమ బుద్ధుడిని చూడడం తటస్థించింది.

ఒక వ్యక్తిని చూసి అసూయపడడం అతనికి ఇదే మొదటిసారి. అప్పటిదాకా తనని చూసి అసూయపడే వాళ్లను మాత్రమే చూసాడు.

ఎక్కడ అసూయ ఉంటుందో, అక్కడ పోలిక ఖచ్చితంగా ఉంటుంది. కాబట్టి ఈ వ్యక్తి తనను తాను బుద్ధుడితో పోల్చుకోవడం మొదలుపెట్టాడు.

బుద్ధుడి వద్ద ఒక భిక్ష పాత్ర మాత్రమే ఉందని గమనించాడు, కానీ అతని వద్ద చాలా డబ్బు ఉంది. బుద్ధుని బట్టలు చాలా మామూలుగా ఉన్నాయి, కానీ తాను మాత్రం అత్యుత్తమమైనవి, విలువైన దుస్తులతో ఆకర్షణీయంగా ఉన్నాడు. బుద్ధుడు నేలపై చెప్పులు లేకుండా నడుస్తున్నాడు, చెప్పులు లేకుండా నడిచే అవసరం తనకు ఎప్పుడూ రాదు.

ఈ విధంగా, ఆ వ్యక్తి బుద్ధుడిని వందల విషయాలలో పోల్చడం కొనసాగించాడు, కానీ ఎన్నిరకాలుగా పోల్చిచూసినా కూడా, బుద్ధుడి పట్ల అతనికున్న అసూయ ఒక్క శాతం కూడా తగ్గలేదు.

తనలో తాను ఇలా ఆశ్చర్యపోయాడు: “అతని కంటే 100 రెట్లు మెరుగైన జీవితం నాకు ఉన్నప్పుడు, ఈ పేద సన్యాసిని చూసి నేను ఎందుకు అసూయపడుతున్నాను? ! ప్రజలందరూ కూడా అతనికి చాలా గౌరవం ఇస్తున్నారు. అతనిని చూసి నేను అసూయపడే విషయం – అతని వద్ద ఉన్నది, నావద్ద లేనిది, ఏమిటి?”

చాలా సమయం తన స్వంత ఆలోచనలలో, ప్రశ్నలలో మునిగిపోయిన తర్వాత, ఆ వ్యక్తి స్వయంగా బుద్ధుని వద్దకు వెళ్లి అతని విజయరహస్యమేమిటని అడగాలని నిర్ణయించుకున్నాడు.

ఆ వ్యక్తి తన సేవకులతో కలిసి బుద్ధుని వద్దకు వెళ్లి, “నేను ఈ పట్టణంలోకెల్లా అత్యంత తెలివైనవాడిని, చాలా సంతోషకరమైన వ్యక్తిని. మీ చుట్టూ ఏ పని జరుగుతున్నా, ఆ పనులన్నీ ఎలా చేయాలో నాకు తెలుసు. నేను ఏ పనినైనా అతి తక్కువ సమయంలో నేర్చుకోగలను. నా చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరూ నన్ను గౌరవిస్తారు. అయినా కూడా నాకు మీ మీద అసూయగా ఉంది. మీరు ఏమి సాధించారో తెలుసుకోవాలన్న ఆత్రుతతో ఉన్నాను. ఇంతమంది మిమ్మల్ని ఎందుకు గౌరవిస్తున్నారు?”

బుద్ధుడు ప్రశాంతంగా ఇలా సమాధానమిచ్చాడు, “అలాంటి విజయాలేమీ నేను సాధించనప్పటికీ, ఒక విజయం సాధించానని మాత్రం చెప్పగలను.” ఆ వ్యక్తి “అదేమిటో నేను తెలుసుకోవచ్చా?”, అని అడిగాడు.దానికి బుద్ధుడు, “నేను సాధించిన విజయాలన్నింటినీ వదిలేసుకోవడమే నేను సాధించిన విజయం”, అని అన్నాడు. ఆ వ్యక్తి ఆశ్చర్యానికి లోనయ్యి, బుద్ధుడితో ఇలా అన్నాడు, “ మీరన్నది నాకు అర్థం కాలేదు.” బుద్ధుడు ఇలా అడిగాడు, “నిన్ను ఎవరైనా మెచ్చుకుంటే నీకు ఇష్టమా?” దానికి ప్రతిస్పందిస్తూ, “అవును, అందరూ అది ఇష్టపడతారు కదా.”

బుద్ధుడు, “మరి దూషిస్తే?” ఆ వ్యక్తి, “ఈ ప్రపంచంలో ఎవరికీ దూషింపబడటం ఇష్టముండదు కదా?” బుద్ధుడు ఇలా అన్నాడు, “సంతోషాన్ని కలిగించేదాన్ని, బాధ కలిగించేదాన్ని – నేను రెండింటిని అధిగమించాను. నేను దూషించటం వల్ల బాధపడను, లేదా ఏ ప్రశంసల వల్లా సంతోషించను. అదే నీకు, నాకు మధ్య ఉన్న తేడా.” దానికి అతను, “అది ఎలా సాధ్యమవుతుంది?” బుద్ధుడు నవ్వి, “మీరు వందలాది విషయాలు నేర్చుకున్నారు, కానీ ఒక ముఖ్యమైన విషయం నేర్చుకోవడం మర్చిపోయారు” అని అన్నాడు. ఆ వ్యక్తి ఆశ్చర్యంతో, “ఏమిటది?” “మీ మనస్సును ఎలా నియంత్రించాలో మీకు తెలుసా?”, బుద్ధుడు అడిగాడు. ఇది విన్న వ్యక్తి తన అసూయకు కారణం ఏమిటో తక్షణమే గ్రహించాడు. బుద్ధుడు ఇలా కొనసాగించాడు, “తన మనస్సును గెలవని వ్యక్తి, ప్రపంచాన్ని జయించినా ఏమీ గెలవనట్టేబీ తన మనస్సును జయించి, ప్రతిదీ కోల్పోయిన వ్యక్తి వాస్తవానికి ప్రతిదీ గెలిచినట్లే, ఎందుకంటే తన మనస్సును నియంత్రించేవాడు మాత్రమే నిజంగా సంతోషంగా ఉంటాడు.” బుద్ధుని మాటలు వినగానే, ఆ వ్యక్తి యొక్క అహం కరిగిపోయి, బుద్ధుడిని ఇలా అడిగాడు, “నా మనస్సును ఎలా జయించాలో నాకు నేర్పించగలరా?”

బుద్ధుడు, “తప్పకుండా, కానీ మీ విజయాలను మీ నుండి తీసివేయాల్సివస్తుంది”, అని సమాధానమిచ్చాడు.

ఆ వ్యక్తి, “నేను సిద్ధంగా ఉన్నాను”, అని

ఆ రోజు నుండి ధ్యానం చేయడం ప్రారంభించాడు. ఎందుకంటే మనస్సును అదుపులో ఉంచుకోవడానికి ధ్యానం ఒక్కటే మార్గం అని తెలుసుకున్నాడు కాబట్టి.

మనస్సు ఒక సామరస్య స్థితిలో ఉన్నట్లయితే, బాహ్య పరిస్థితుల, బాహ్య వాతావరణ ప్రభావం దానిపై ఉండదు, అంతరంగంలోని అలజడి కూడా ఉండదు. ధ్యానం యొక్క నిరంతర సాధనతో, మనస్సు ప్రశాంతంగా, స్థిరంగా ఉంటుంది.

మనస్సు యొక్క కార్యకలాపాలను నిశ్చలపరచడంలో, స్థిరపరచడంలోనే మన ఆనందపు రహస్యం దాగి ఉంది.

**లాలాజీ మహారాజ్**

**సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి. చే రెడ్డి విజయభాస్కర్ రెడ్డి . శ్రీరామచంద్ర మిషన్ కడప.**

**హార్ట్ ఫుల్ నెస్ ధ్యానం**

# అన్నీ గ్రామపంచాయితీలలో కాంగ్రెస్ గెలవాలి




**హైదరాబాద్ పెన్ పవర్:** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని రఘునాధపాలేం మండలంలోని 37 గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని రఘునాధపాలెం మండలంలోని కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. అందుకు అనుగునంగా అందరు కృషి చేయాలని . పదవులు అందరికి రావని, పని చేసే ప్రతి కార్యకర్త కాలర్ ఎగరవేసుకునేలా చేస్తానని ఏ ఒక్కరు కంగారు పడవద్దని, కష్టపడే వాళ్లకు పదవులు వచ్చే అవకాశం ఉందని భరోసా ఇచ్చారు. మీరు పదవులలో కూర్చుంటే మీరు నాకు ఇచ్చిన స్థానానికి విలువ ఉంటుందని, రాహుల్ గాంధీ నాయకత్వంలో కులగణన జరిగిందని, కులాగణన చేయగలిగిన దమ్ము ధైర్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే ఉందని, రాహుల్ గాంధీ ఆలోచనలతో దేశ ప్రధాని మోడీ కులాగణన చెయ్యక తప్పడం లేదని, రేపు కర్ణాటక లో కులగణన జరుగనుందని, ఎస్సి జనాభా నిష్పత్తి ఆధారంగా ఉద్యోగాలు కూడా ఇస్తా అని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని, అభివృద్ధి గురించి నాకు గుర్తు చేయడమే అది అవ్వడం అవ్వకపోవడం నేను చూసుకుంటానని, నేను గెలిచిన తర్వాత రోజు విడిచి రోజు మీ మధ్యలో ఉంటున్నానని, నాకు మీరు ఇచ్చిన గౌరవం జన్మ జన్మలకు మర్చిపోనని, మీ గ్రామాల్లో ప్రతి గ్రామానికి మంచి నీళ్ళు ఇచ్చిన ఘనత నాదే,ఇప్పటికే 5, 6 వందల కోట్ల నిధులు తీసుకుని వచ్చా రఘునాథపాలెం మండలానికి, ఇంకా ఎన్ని వందల కోట్లు అయినా తీసుకుని వస్తానని, 21 వేల కోట్లు రైతు బంధు కింద ఇచ్చామని అన్నారు. గత ప్రభుత్వం తీసుకు వచ్చిన పథకాలతో పాటు కొత్త పథకాలు కూడా అందిస్తున్నామని,

ఉద్యోగస్తులు వారి బాకీలు, వారికి 5 డీఏ లు పెండింగ్ ఉన్నాయి వారికి 10 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, అన్ని గత ప్రభుత్వం చేసి పోయిన ఘనతేనని అన్నారు. , అయిన అన్ని సంక్షేమ పథకాలు ఇచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి ముందుకు వెళ్తున్నారని, మీనాక్షీ నటరాజన్ వచ్చిన నాటి నుండి కష్టపడే వారికి పదవులు ఇవ్వాలని నిర్ణయించారని, మొన్న ఇచ్చిన మంత్రి పదవులలోనూ అందరికీ అవకాశం ఇచ్చామని, పదవులు ఊరికే రావు కష్టపడే వారికే వస్తాయని అన్నారు.

మీరు ఏ గ్రామానికి రమ్మంటే ఆగ్రామానికి వస్తానని, మీరు ఐక్యంగా లేకుంటే మీ మధ్యలో బిఆర్ఎస్ వాళ్ళు గొడవ పెట్టి వాళ్ళు ఎగేసుకుని పోతారని ముఖ్య కార్తల సమావేశంలో మంత్రి తుమ్మల అన్నారు.

# గచ్చిబౌలి లో పలు పబ్బులపై ఎస్ఓటి దాడులు

**హైదరాబాద్ పెన్ పవర్:** గచ్చిబౌలిలోని పలు పబ్బులపై సైబరాబాద్ ఎస్వోటీ అధికారులు దాడులు నిర్వహించారు.ఎస్ఎల్ఎన్ టెర్మనల్ మాల్ లోని పబ్బుల్లో డ్రగ్స్ తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాలను పసిగట్టే శునకాలను వినియోగంచారు. ఈ తనిఖీల్లో నలుగురికి డ్రగ్స్ పాజిటివ్ గా తేలింది. డీజే ప్లేయర్ శివ సైతం డ్రగ్ పాజిటివ్ వచ్చినట్లు నిర్ధారించారు. రణ.

## పాలకోడేరులో డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు పర్యటన అనుమతుల్లేని భవంతిని కూల్చేయాలని ఆదేశం

**హైదరాబాద్ పెన్ పవర్:** పశ్చిమ గోదావరి జిల్లా పాలకోడేరులోని మంగయ్య చెరువు సమీపంలో ఎలాంటి అనుమతులు లేకుండా అర సెంటు స్థలంలో నిర్మిస్తున్న భవనాన్ని కూల్చేయాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అధికారులను ఆదేశించారు.పాలకోడేరులో సీసీ రోడ్ల ప్రారంభోత్సవా నికి విచ్చేసిన ఆయన పక్కనే నిర్మిస్తున్న భవనాన్ని చూసి అధికారులను ప్రశ్నించారు.గ్రామకార్యదర్శి గోపి సమాధానమిస్తూ ఈ భవనానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని, అయినా గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగిని చంద్రావతి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించేసారని తెలిపారు.

అనుమతులు లేకుండా బిల్డింగ్ నిర్మిస్తుంటే మీరేం చేస్తున్నారని రఘురామ మండిపడ్డారు. ఈ బిల్డింగును వెంటనే కూల్చివేయాలని అధికారులను ఆదేశించారు.

# తాడిపత్రిలో హై టెన్షన్

**హైదరాబాద్ పెన్ పవర్:** తాడిపత్రిలో మరోసారి హై టెన్షన్ వాతావరణం నెలకొంది. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రి కి రావడానికి సిద్ధమైయారు. అయనను అడ్డుకోవడానికి తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి,టిడిపి నాయకులు,జెసి అనుచరులు సిద్దమయ్యారు,. ఈ నేపధ్యంలో జేసీ ప్రభాకర్ రెడ్డి ఇంటి వద్దకు టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. మాజీ ఎమ్మెల్యే పెద్దారెడ్డి తాడిపత్రికి రాకుండా తిమ్మంపల్లి వద్ద పోలీసులు అడ్డుకున్నారు. నోటీసులు ఇవ్వాలని పెద్దారెడ్డి రోడ్డు పైనే బైఠాయించారు.

# శ్రీవారి సేవలో ప్రముఖులు

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారికి టీటీడీ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.వీఐపీ ప్రారంభ దర్శనంలో శ్రీవారిని దర్శించుకున్న పలువూరు ప్రముఖులు మంత్రి నారాయణ ఎల్ అండ్ టీ ఛైర్మన్ ఎస్ న్ సుబ్రమణ్యన్,మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ.దర్శించుకున్నారు.దర్శనానంతరం ఆయనకి ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద ఆశీర్వచనం అందించగా, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

# దమ్ముంటే నిరూపించండి వైసీపీకి లోకేష్ మరో సవాల్

**హైదరాబాద్ పెన్ పవర్:** తల్లికి వందనం డబ్బులో రూ.2వేలు తన ఖాతాలో పడుతున్నట్లు చేస్తున్న ఆరోపణలను దమ్ముంటే నిరూపించాలని, లేకుంటే చట్టప్రకారం ముందకు వెళతానని విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ వైసీపీకి సవాల్ విసిరారు. “తల్లికి వందనం పథకంలో రూ.2 వేలు లోకేష్ ఎకౌంటులో పడుతున్నాయని ఫేక్ ప్రచారం చేస్తున్నారు. మీకు 24 గంటలు టైం ఇస్తున్నా.. దమ్ముంటే, అది నిరూపించండి. లేదంటే తప్పు అయిపోయిందని ఆ స్టేట్మెంట్ వెనక్కి తీసుకోండి. లేదంటే, మీ పైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయి. మీ ఫేక్ ప్రచారంపై కఠినమైన చర్యలు ఉంటాయి” అని వైసీపీని మంత్రి లోకేష్ హెచ్చరించారు.

## ఏపీలో టాలీవుడ్ కు మంచి రోజులేనా

# సీఎంతో పెద్దల భేటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**

: ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఎట్టకేలకు సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు ఏపీ సీఎం చంద్రబాబును కలవనున్నారు. వాస్తవానికి అధికారం చేపట్టిన తొలినాళ్లలోనే ముఖ్యమంత్రిని సినీ ప్రముఖులు కలవడం ఆనవాయితీగా వస్తోంది. కానీ ఏపీలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. తెలుగు చిత్ర పరిశ్రమ ప్రముఖులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం లేదు. అయితే సినీ పరిశ్రమకు చెందిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు మాత్రం సినీ పెద్దలు కలిశారు. శుభాకాంక్షలు తెలిపారు. పనిలో పనిగా తెలుగు చిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను వివరించే ప్రయత్నం చేశారు. అయితే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించుకుందామని సినీ పరిశ్రమ పెద్దలతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అన్నారు. త్వరలో మీరంతా సీఎం చంద్రబాబును కలవాలని సూచించారు. అయితే ఇటీవల హరిహర వీరమల్లు సినిమా విడుదల ప్రకటన వచ్చింది. అంతకంటే ముందే సినిమా థియేటర్ల బంద్ ప్రతిపాదన వచ్చింది. దీంతో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన వచ్చింది. చిత్ర పరిశ్రమ కోసం తాను కృషి చేస్తుంటే తనకి రిటర్న్ గిఫ్ట్ ఇస్తారా? అంటూ పవన్ కళ్యాణ్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. అటు తర్వాత జరిగిన పరిణామాలతో ఈ నెల 15న సినీ పరిశ్రమ పెద్దలు ఏపీ సీఎం చంద్రబాబును కలిసేందుకు అపాయింట్మెంట్ తీసుకున్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చిత్ర పరిశ్రమ విస్తరించే ప్రయత్నం జరగడం లేదు. కేవలం హైదరాబాద్ కు సినిమా షూటింగులు పరిమితం అయ్యాయి. ఆంధ్రప్రదేశ్ కేవలం సినిమా మార్కెట్ కు పరిమితం అయింది. విశాఖలో షూటింగులు జరుగుతున్నా హైదరాబాద్ స్థాయిలో మాత్రం సాగడం లేదు. అవుట్ డోర్ షూటింగ్ లలో భాగంగా గోదావరి జిల్లాల్లో సైతం మునుపటి మాదిరిగా జరగడం లేదు. విజయవాడ తో పాటు తిరుపతి పరిసర ప్రాంతాలు షూటింగులకు అనుకూలంగా ఉన్నా సినీ నిర్మాతలు పెద్దగా ఆసక్తి చూపడం లేదు. అటు విశాఖ మన్య ప్రాంతం సినిమా షూటింగులకు అనుకూలం. అయితే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరణకు ఇదే సరైన సమయం. ఎందుకంటే ఏపీ ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధికి కూడా ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమ విస్తరణకు.. ఆ రంగ ప్రముఖులకు కీలక సూచనలు ఇస్తే మంచిదన్న అభిప్రాయం వ్యక్తం అవుతోందిసినిమా మాధ్యమం పై ఆధారపడి వేలాది మంది




బతుకుతున్నారు. అలాగే ఇదో ఎంటర్టైన్మెంట్రంగంగా ఉంది. ప్రజలకు వినోదం పంచుతోంది. అయితే సినిమాల మాటున దోపిడీ జరుగుతోందన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. ప్రధానంగా సినిమా థియేటర్ల లో టికెట్ల ధరలు సామాన్యుడికి అందనంత దూరంలో ఉన్నాయి. అక్కడ లభించే కూల్ డ్రింక్స్, ఆహార పదార్థాలు కొనుగోలు చేయాలంటే సామాన్యుడికి వీలుపడదు. సెలవు రోజున సగటు చిన్న కుటుంబం సినిమాకు వెళ్తే.. జేబులో వెయ్యి రూపాయలు ఉండాల్సిందే. అంతలా బాదుడు ఉంటోంది. ఒక సినిమా పది రోజులు ప్రదర్శిస్తేనే హిట్ టాక్ వచ్చే రోజులు ఇవి. అందుకే ఆ కొద్ది రోజుల్లోనే ప్రేక్షకుడి నుంచి బాదుడు తప్పడం లేదు. అందుకే థియేటర్లకు రాయితీలు ఇవ్వాలి. ఆపై సినిమా షూటింగులకు తగ్గట్టు ఏపీని విస్తరించాలి. స్థానిక కళాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలి. ఇవి చేస్తేనే ఏపీలో సినీ పరిశ్రమ విస్తరిస్తుంది. నలుగురికి ఉపాధి దొరుకుతుంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. కానీ ఇంతవరకు తెలుగు సినీ పరిశ్రమ విస్తరణ జరగలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన తప్ప కార్యరూపం దాల్చలేదు. సినీ పరిశ్రమ ద్వారా తెలంగాణకు ఆదాయం వస్తుంటే.. మార్కెట్ విస్తరణకు మాత్రం ఏపీ ఉపయోగపడుతోంది. చిన్న సినిమాల నుంచి పెద్ద సినిమాల వరకు ఎవరికీ వారే సినిమా టిక్కెట్ల ధర పెంపునకు ఏపీ ప్రభుత్వ అనుమతి తీసుకుంటున్నారు. కానీ ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరించాలన్న ప్రయత్నం జరగడం లేదు. ఏపీలో చిత్ర పరిశ్రమ విస్తరణకు అవసరమైన అనుకూల పరిస్థితులు ఉన్నాయి. కానీ ఎక్కడో ప్రయత్న లోపం జరుగుతోంది. ఆపై సినీ పరిశ్రమ నుంచి కూడా మద్దతు కరువవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ఏపీ సీఎం చంద్రబాబుకు సినీ పరిశ్రమ పెద్దలు కలవనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే ఈ కలయిక మర్యాదపూర్వకంగా కాకుండా.. ఏపీలో పరిశ్రమ విస్తరణ, సగటు ప్రేక్షకుడకు అదనపు బాదుడు లేకుండా వినోదం పంచడం వంటి చర్యలపై దృష్టి పెడితే ఎంతో మేలు. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# గద్దర్ అవార్డ్స్ లో గద్దర్ మిస్సింగ్

**హైదరాబాద్ పెన్ పవర్:** ఖ

ఏం చేసినా వివాదమే.. ఏదో ఒక లోపమే.. సోషల్ మీడియాలో రభస అవుతున్నది. ప్రధాన మీడియా దెప్పి పొడుస్తోంది. అయినప్పటికీ రేవంత్ ప్రభుత్వం ఏమీ చేయలేకపోతోంది. చివరికి ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా కూడా ఉండడం లేదు.. ఇలా ఎందుకు జరుగుతోందో అర్థం కావడం లేదు. ప్రభుత్వ వైఫల్యమా? విపరీతమైన నిర్లక్ష్యమా? అనేది అంతు పట్టడం లేదు .

అప్పుడెప్పుడో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నంది అవార్డుల ప్రధానోత్సవం జరిగింది. ఆ తర్వాత ఇప్పటివరకు ఆ పురస్కారాలను ఇచ్చింది లేదు. కెసిఆర్ ప్రభుత్వం మొత్తానికే ఆ అవార్డులను కోల్డ్ స్టోరేజ్ లో పడేసింది. దాదాపు దశాబ్ద కాలంగా తెలుగు చిత్ర పరిశ్రమకు ప్రభుత్వం తరఫున అవార్డులు ఇచ్చింది లేదు. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించి పురస్కారాలు అందించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా తెలంగాణలో వాగ్గేయకారుడుగా.. తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గద్దర్ స్మృత్యర్థం అవార్డును ప్రకటించారు రేవంత్ రెడ్డి. గద్దర్ పేరు మీద ఉత్తమ చిత్రాలకు, ఉత్తమ నటినటులకు, సాంకేతిక నిపుణులకు, ఇతర బృందాలకు పురస్కారాలను అందిస్తామని వెల్లడించారు. అంతేకాదు అవార్డుల కమిటీని కూడా ఏర్పాటు చేశారు. సినీ నటి జయసుధ, ప్రఖ్యాత నిర్మాత దిల్ రాజులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేసి ఉత్తమ చిత్రాలు, ఉత్తమ నటీనటులు, ఇతర సాంకేతిక బృందాలకు అవార్డులను ప్రకటించింది ప్రభుత్వం. శనివారం అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు




చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. ప్రభుత్వం చేసిన తప్పు వివాదంగా మారింది. సోషల్ మీడియాలో పెను ప్రకంపనలు సృష్టిస్తోంది.గద్దర్ అవార్డుల ప్రధానోత్సవానికి సంబంధించి ముద్రించిన ఆహ్వాన పత్రికలో రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దిల్ రాజు ఫోటోలను మాత్రమే ప్రచురించారు. గద్దర్ అవార్డుకు సంబంధించిన ప్రతిమను కూడా అందులో ప్రముఖంగా చూపించారు. అయితే టీజీఎఫ్ఏ పేరుమీద ఈ ఆహ్వాన పత్రికను ముద్రించారు. అయితే ఈ ఆహ్వాన పత్రికలో గద్దర్ ఫోటోను ముద్రించడం మర్చిపోయినట్టున్నారు. ఆహ్వాన పత్రిక ఒక్కసారిగా వెలుగులోకి రావడంతో వివాదం మొదలైంది. అసలే ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి.. బజార్లో నిలబెట్టడానికి భారత రాష్ట్ర సమితి శతవిధాలుగా ప్రయత్నాలు చేస్తోంది. ఈలోగా ఈ ఆహ్వాన పత్రిక విషయం వెలుగులోకి రావడంతో సోషల్ మీడియాలో భారత రాష్ట్ర సమితి నెగిటివ్ ప్రచారానికి శ్రీకారం చుట్టింది.. ఇన్నేళ్లపాటు అవార్డులు ఎందుకు ఇవ్వలేదు? అనే విషయాన్ని పూర్తిగా మర్చిపోయి%ో% అధికారంలో ఉన్నప్పుడు గద్దర్ కు అపాయింట్మెంట్ ఇవ్వని విషయాన్ని పక్కనపెట్టి.. రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది.అయితే ఇంత జరుగుతున్నప్పటికీ.. ఇంతలా నెగటివ్ ప్రచారం చోటు చేసుకున్నప్పటికీ ప్రభుత్వం తరఫునుంచి ఇంతవరకు ఒక్కరు కూడా మాట్లాడలేదు. అఫ్ కోర్స్ ఇటీవల

కాలంలో భారత రాష్ట్ర సమితి ఎన్ని రకాలుగా ఆరోపణలు చేసినా.. ఏ స్థాయిలో విమర్శలు చేసినా.. కాంగ్రెస్ పార్టీ నుంచి స్పందన ఉండటం లేదు. ఆ పార్టీలో అధికార ప్రతినిధులు ఉన్నామంటే ఉన్నారు. పదవుల కోసం పైరవీలు చేయడం తప్ప.. ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేయడం తప్ప.. వారు పార్టీ కోసం చేస్తున్నది ఏమీ లేదని కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. ఇక ఎప్పటి లాగానే భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియాలో రెచ్చిపోతోంది. యధావిధిగా కాంగ్రెస్ పార్టీ నిశ్శబ్దంగా ఉండిపోతుంది. పాపం చేసింది కూడా చెప్పుకోలేని దుస్థితి కాంగ్రెస్ పార్టీది. చేసే పనిలో ఫర్ఫెక్షన్ వదిలేసి వివాదాల పాలయ్యే దారుణం ఆ నాయకత్వానిది.. పాపం రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఎప్పుడు తన తప్పులు సరిదిద్దుకుంటుందో.. ఎప్పుడు వివాదాలకు ఆస్కారం ఇవ్వకుండా చూసుకుంటుందో..

## డుప్లెసిస్ కెప్టెన్సీ అదుర్స్: చివరి ఓవర్లో 9 పరుగులు.. పార్ట్ టైం బౌలర్ మ్యాజిక్







**హైదరాబాద్ పెన్ పవర్:** గెలవాలంటే చివరి ఓవర్లో 9 పరుగులు చేయాలి. ఈ సమయంలో క్రీజ్ లో ఉన్న బ్యాటర్ కంటే కూడా బౌలర్ పైనే ఎక్కువగా ఒత్తిడి ఉంటుంది. విజయానికి చివరి ఓవర్లో 15 పరుగులు ఉన్నప్పటికీ స్టార్ బౌలర్లను సైతం నమ్మలేని పరిస్థితి.
అయితే ఫాఫ్ డుప్లెసిస్ మాత్రమే ఒక పార్ట్ టైం బౌలర్ కు బంతి అప్పగించి తమ జట్టుకు విజయాన్ని అందించాడు. మేజర్ లీగ్ క్రికెట్ లో శనివారం (జూన్ 14) ముంబై ఇండియన్స్ న్యూయార్క్, టెక్సాస్ సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ లో ఈ సూపర్ చివరి ఓవర్ డ్రామా చోటు చేసుకుంది. 187 పరుగుల లక్ష్య ఛేదనలో బరిలోకి దిగిన ఎంఐ న్యూయార్క్.. చివరి ఓవర్లో 9 పరుగులు చేస్తే విజయం సాధిస్తుంది. ఈ దశలో చివరి ఓవర్ వేయడానికి లెగ్ బ్రేక్ స్పిన్నర్ మొహమ్మద్ మొహ్సిన్ సిద్ధంగా ఉన్నాడు. అయితే డుప్లెసిస్ మాత్రం చివరి ఓవర్ న్యూజిలాండ్ పార్ట్ టైం బౌలర్ డారిల్ మిచెల్ చేతికి ఇచ్చాడు. అప్పటికే మూడు ఓవర్లలో 50 పరుగులిచ్చి భారీగా పరుగులిచ్చిన మిచెల్ కు బౌలింగ్ ఇవ్వడంతో సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ ఒక్కసారిగా షాక్ అయ్యారు. మిచెల్ కెప్టెన్ నమ్మకాన్ని నిలబెట్టాడు. వేరియేషన్స్ చూపిస్తూ ఆరు చక్కని బంతులను వేశాడు. 9 పరుగులు కావాల్సిన దశలో కేవలం 5 పరు గులే ఇచ్చి మ్యాచ్ ను గెలిపించాడు. నాలుగో బంతికి పరుగులేమీ రాకపోగా.. మిగిలిన ఐదు బంతుల్లో 5 సింగిల్స్ వచ్చాయి. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు నవీన్ ఉల్ హక్, ఢిల్లాన్ ఉండడం వలన పరుగులు రాలేదు. దీంతో టెక్సాస్ సూపర్ కింగ్స్ 3 పరుగుల తేడాతో థ్రిల్లింగ్ విక్టరీ కొట్టింది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన టెక్సాస్ సూపర్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 185 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో ఎంఐ న్యూయార్క్ 8 వికెట్ల నష్టానికి 182 పరుగులకే పరిమితమై 3 పరుగుల తేడాతో ఓడిపోయింది.


## కొత్త క్యాచింగ్ రూల్.. ఇకపై బౌండరీ దగ్గర అలా పడితేనే ఔట్






**హైదరాబాద్ పెన్ పవర్:** క్రికెట్ లో ఐసీసీ బౌండరీల దగ్గర పట్టే క్యాచ్ ల విషయంలో మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో కొత్త క్యాచ్ నియమాన్ని తీసుకురాబోతున్నాయి. బ్యాటర్ బంతిని బౌండరీని తరలించే క్రమంలో బౌండరీ దగ్గర ఫీల్డర్లు చేసే విన్యాసాలు ఆశ్చర్యకరంగా కనిపిస్తాయి. సిక్సులు, ఫోర్లు వెళ్లే బంతిని ఫీల్డర్లు తమ అత్యుత్తమ ఫీల్డింగ్ సామర్థ్యాలతో అడ్డుకొని అద్భుతమైన క్యాచ్ లు అందుకుంటారు. ఈ క్రమంలో బౌండరీని పదే పదే దాటుతూ ఆ తర్వాత లోపలికి వచ్చి క్యాచ్ అందుకోవడం చూస్తూనే ఉంటాం. ఇలాంటి క్యాచ్ లతో బ్యాటర్లకు అన్యాయం జరుగడమే కాదు.. వివాదాలకు దారి తీస్తున్నాయి. దీంతో ఈ రూల్ కు చెక్ చెబుతూ మెరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ కీలక ప్రకటన చేసింది. ఈ రూల్ ప్రకారం బౌండరీ లైన్ వెలుపల అనేక సార్లు గాల్లోకి ఎగిరి బంతిని పట్టుకునే క్యాచ్‌లను నాటౌట్ గా పరిగణించనున్నారు. ఫీల్డర్ బౌండరీ రోప్ దాటి ఉన్నప్పుడు బంతిని ఒక్కసారి మాత్రమే తాకగలడు. మొదటి టచ్ తర్వాత, క్యాచ్ పూర్తి చేయడానికి ఫీల్డర్ ఫీల్డ్ లోపలికి రావాలి. గతంలో ఒక ఫీల్డర్ బౌండరీ దాటి బంతిని గాల్లోకి అనేకసార్లు విసిరేయవచ్చు. పాదాలు బౌండరీ లైన్ తాకకపోతే ఎన్ని సార్లైనా బౌండరీ రోప్ టచ్ చేయవచ్చు. కానీ ఇప్పుడు ఒకసారి మాత్రమే బౌండరీ రోప్ దాటాలి. అదే విధంగా బంతిని ఫీల్డర్ మొదటిసారి బౌండరీ వెలుపల నుంచి తాకిన సమయంలో.. అది క్యాచ్‌గా పరిగణించాలంటే ఆ ఫీల్డర్ తప్పనిసరిగా మైదానం లోపల ల్యాండ్ అవ్వాలి. లేకపోతే తన సహచరుడు క్యాచ్ పూర్తి చేసే ముందు ఫీల్డర్ తిరిగి మైదానంలోకి రాలేకపోతే బౌండరీగా లెక్కిస్తారు.

## ట్రోలింగ్ నుంచి స్టాండింగ్ ఒవేషన్ వరకు: బవుమాకు లార్డ్స్ ప్రేక్షకులు అరుదైన గౌరవం






**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో సౌతాఫ్రికా కెప్టెన్ టెంబా బావుమా అద్భుత ఇన్నింగ్స్ ముగిసింది. మూడో రోజు సౌతాఫ్రికా 2 వికెట్ల నష్టానికి 70 పరుగులు వద్ద బ్యాటింగ్ చేసిన ఈ సఫారీ కెప్టెన్ నాలుగో రోజు 66 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔటయ్యాడు. నాలుగో రోజు బ్యాటింగ్ కు దిగి ఓవర్ నైట్ స్కోర్ కు ఒక్క పరుగు మాత్రమే జోడించాడు. కమ్మిన్స్ వేసిన ఇన్నింగ్స్ 59 ఓవర్ చివరి బంతిని బవుమా బ్యాట్ ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ చేతుల్లోకి వెళ్ళింది. దీంతో జట్టు స్కోర్ 217 పరుగుల వద్ద సౌతాఫ్రికా మూడో వికెట్ కోల్పోయింది. బవుమా ఔటై పెవిలియన్ కు వెళ్తున్న సమయంలో లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్‌లో ప్రేక్షకులు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రోటీస్ కెప్టెన్ ఆటకు ప్రేక్షకులు లేచి నిలబడి చప్పట్లు కొడుతున్న
వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారుతోంది. మూడో రోజు ఇన్నింగ్స్ ప్రారంభంలో హామ్ స్ట్రింగ్‌తో ఇబ్బంది పడినా జట్టు కోసం పట్టుదలతో బ్యాటింగ్ చేశాడు. చికిత్స అందించినప్పటికీ.. పరుగెత్తడం కష్టంగా ఉన్నప్పటికీ బవుమా పోరాడిన తీరు అద్భుతమనే చెప్పాలి. మార్కరంతో కలిసి బవుమా మూడో వికెట్ కు 147 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టును విజయ తీరాలకు చేర్చాడు.
మ్యాచ్ విషయానికి వస్తే సౌతాఫ్రికా విజయం దిశగా దూసుకెళ్తుంది. నాలుగో రోజు ఆటను ప్రారంభించిన సఫారీలు ప్రస్తుతం 71 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 242 పరుగులు చేసింది. ఓవర్ నైట్ బ్యాటర్ బవుమా (66), స్టబ్స్ (8) ఔటయ్యారు. క్రీజ్ లో మార్కరం (120) ఉన్నాడు. సౌతాఫ్రికా గెలుపుకు మరో 40 పరుగులు అవసరం. మరోవైపు ఆస్ట్రేలియా గెలవాలంటే 6 వికెట్లు తీయాల్సి ఉంది.

## గోపీచంద్ 33..ఇద్దరికీ విషమ పరీక్షే!

టాలీవుడ్‌లో ఉన్న టాలెంటెడ్, అండ్ హీమాన్ ఫిజిక్ ఉన్న హీరోల్లో గోపీచంద్ ఒకరు. హరీఓగా కెరీర్ ప్రారంభించి మళ్లీ విలన్‌గానూ నటించి ఆకట్టుకున్న గోపీచంద్ ఆ తరువాత కథానాయకుడిగా తన మార్కు సినిమాలతో ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ఇంత టాలెంట్ ఉన్న ఈ హీరో కమర్షియల్ హిట్ మాట విని ఏళ్లవుతోంది. – సీటీమాం– తో ఫరవాలేదు అనిపించుకున్నా కమర్షియల్ బ్లాక్ బస్టర్లని మాత్రం ఇంత వరకు సొంతం చేసుకోలేకపోయాడు.మారుతిని నమ్మి – పక్కా కమర్షియల్ అన్నా..శ్రీవాసుని నమ్మి రామబాణం వేసినా.. కన్నడ దర్శకుడిపై నమ్మకంతో – భీమా– చేసినా ఫలితం లేకుండా పోయింది. చివరికి శ్రీను వైట్ల హిట్టిస్తాడని విశ్వసిస్తే – విశ్వం– అడ్రస్ లేకుండా పోయింది. హిట్ సినిమా చేయాలని, ట్రాక్‌లోకి మళ్లీ రావాలని గోపీచంద్ చేయని ప్రయత్నం లేదు. ఈ నేపథ్యంలో తను సంకల్ప్‌రెడ్డిని నమ్మి ఓ భారీ యాక్షన్ డ్రామాని చేస్తున్నాడు. – ఘాజీ– సినిమాతో దర్శకుడిగా మంచి గుర్తింపుని సొంతం చేసుకున్న సంకల్ప్‌రెడ్డి ఆ తరువాత అంతరిక్షం 9000 KMPH, హిందీతో IB71 సినిమాలు చేసి నిరాశపరిచాడు.




ఇప్పుడు హిట్టు కోసం ఎదురు చూస్తున్న గోపీచంద్‌తో కలిసి ఓ భారీ ఫాంటసీ యాక్షన్ డ్రామాకు శ్రీకారం చుట్టాడు. సిల్వర్ స్క్రీన్స్ బ్యానర్‌పై ఈ మూవీని శ్రీనివాస చిట్టూరి నిర్మిస్తున్నారు. గోపీచంద్ బర్త్‌డే సందర్భంగా ఈ మూవీ గ్లింప్స్‌తో పాటు హీరో లుక్‌ని విడుదల చేశారు. గ్లింప్స్‌లో గోపీచంద్ లుక్, ఆయన మేకోవర్, వారియర్‌గా కనిపిస్తున్న తీరు సినిమాపై అంచనాల్ని పెంచేస్తోంది. కెరీర్ ప్రారంభం నుంచి కొత్త తరహా కథలకు ప్రాధాన్యతనిచ్చే సంకల్ప్‌రెడ్డి ఈ ప్రాజెక్ట్ కోసం సరికొత్త వారియర్ కథని ఎంచుకున్నట్టుగా తెలుస్తోంది. మ్యాచో మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న గోపీచంద్‌కి కావాల్సింది ఇలాంటి కథే కావడం, ఆయన గెటప్ కూడా అందుకు తగ్గట్టుగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్‌పై అందరి దృష్టి పడింది.
అయితే చాలా కాలంగా సరైన హిట్టు కోసం ఎదురు చూస్తున్న హీరో గోపీచంద్‌కు, ఘాజీ తరువాత హిట్టు మాట వినని దర్శకుడు సంకల్ప్‌రెడ్డికి ఈ ప్రాజెక్ట్ ఓ విషమ పరీక్ష అని చెప్పక తప్పదు. వీరిద్దరు చాలా కాలంగా సక్సెస్ కోసంఎదురు చూస్తున్న నేపథ్యంలో ఈ సినిమా వారి కెరీర్‌కు కీలకంగా మారనుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని దర్శకుడు సంకల్ప్‌రెడ్డి, హీరో గోపీచంద్ ఈ ప్రాజెక్ట్‌ని నెవర్ బిఫోర్ అనే స్థాయిలో తెరపైకి తీసుకురాగలిగితే అనుకున్నట్టుగా ఇద్దరూ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకోవడం ఖాయం.



హరి హర వీర మల్లు ప్రమోషన్స్ ప్రారంభించిన నిధి అగర్వాల్



ఎత్నిక్ గ్లామ్‌లో శ్రీముఖి యాంక రింగ్ హార్ట్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com